ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 353

మంగళవారం 31-3-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

ఉపప్రధానిని నియమించే అగత్యం ఏర్పడలేదని నెహ్రూ ప్రకటన

లోక్‌సభలో ప్రశ్నకు జవాబు: ఆరోగ్యం చాలావరకు బాగుపడినట్లు వివరణ

ఏ శాఖాలేని మంత్రిపదవి నిర్వహణలో శ్రీశాస్త్రి చూపుతున్న సామర్థ్యానికి ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 30 .

ఉపప్రధానిని నియమించే సమస్య ఇంకా ఉత్పన్నం కాలేదు" అని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో స్పష్టీకరించారు. శ్రీ హెచ్. సి. మధుర్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రధానమంత్రి ఈ సంగతి చెప్పారు. ప్రత్యేకించి ఏ శాఖలేని ఒక మంత్రి ఉండటం ప్రస్తుత పరిస్థితికి తగిన ఏర్పాటుకాదనీ, దేశ శ్రేయస్సు దృష్ట్యా ఇక ఉపప్రధాని ఉండితీరాలనీ పార్లమెంటు సభ్యులు ఇటీవల కూడా చేయబడిన సూచనను పరిశీలించటం జరిగిందా? అని శ్రీ మధుర్ ప్రశ్నించారు.

"నేను చాలావరకు కోలుకున్నానని అనుకుంటున్నాను," అని శ్రీ నెహ్రూ శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ అన్నప్పుడు సభ వారు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రత్యేకించి ఏ శాఖాలేని మంత్రిగా బహుకాల విధులను మిక్కిలి సమర్థతతో నిర్వహిస్తున్నారనీ, "నేను ఆయనకు ఎంతో కృతజ్ఞుడనై ఉన్నా"ననీ అంటూ శ్రీ నెహ్రూ శ్రీ శాస్త్రికి తోహదు అర్పించారు.

తమకు ఇటీవల కలిగిన అస్వస్థతనుంచి పూర్తిగా కోలుకున్నామని ప్రధానమంత్రి, సభవారికి హామీ ఇవ్వగలస్థితిలో ఉన్నారా? అని శ్రీ కామత్ అడిగారు ఈ ప్రశ్నకు దురదృష్టవశాత్తు "లేదు" అన్న సమాధానంవస్తే, అత్యవసరపరిస్థితి తెచ్చిపెట్టిన గురుతరమైన భారాలదృష్ట్యా, ఒక ఉపప్రధానిని నియమించవలసిందిగా రాష్ట్రపతికి సలహా ఇచ్చేందుకు ప్రత్యేకించి ఏ శాఖలేని మంత్రి నియామకం ఒక మెట్టని పేర్కొన్న వార్తలకు ఏమైనా ఆధారం ఉన్నదేమో తెలుసుకోగోరుతున్నామని కూడా ఆయన అన్నారు.

ఉపప్రధానిని నియమించే ప్రశ్న ఉత్పన్నం కాలేదని శ్రీ నెహ్రూ తెల్పారు. "అది ఉత్పన్నమైందని నేను అనుకొనటంలేదు అందువల్ల నేను చెప్పవలసిందేమీలేదు" అని ఆయన స్పష్టంచేశారు

ప్రత్యేకించి ఏశాఖాలేని మంత్రి చేస్తున్న పనికి సంబంధించినంతవరకూ, ప్రధానమంత్రి నిర్వహించవలసిన పలురకాలవిధులు భారమైనప్పన్న విషయం నభవారు గ్రహించాలనీ, వీటిలో చాలాపాటిని ఆయన ((ప్రత్యేకించి ఏశాఖాలేని మంత్రి) చాలా సమర్థతతో నిర్వహిస్తున్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

తమ ఆరోగ్యాన్ని గూర్చి తాము మాట్లాడటం చాలా కష్టమని శ్రీ నెహ్రూ తెల్పారు "నేను చాలా వరకూ కోరుకున్నానని అనుకుంటున్నాను. అయితే నాకు పూర్తిగా ఆరోగ్యం కలిగిందని కాని, మరో విధంగా కాని ఖచ్చితంగా చెప్పటం కష్టమనిపిస్తోంది" అని వివరించారు.

"ప్రత్యేకించి ఏశాఖాలేని మంత్రివల్ల ప్రయోజనం ఉండదని" గత అనుభవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం పాఠం నేర్చుకున్నదా? అని శ్రీ మధుర్ అడిగారు. శ్రీ కృష్ణమాచారిని ఒకప్పుడు ఏశాఖాలేని మంత్రిగా నియమించి ఆ తరువాత ఏదో ఒక శాఖ అప్పగించవలసి వచ్చిన విషయం ఈ సందర్భంలో ఆయన జ్ఞాపకం చేశారు

శ్రీ నెహ్రూ ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ "ఏ శాఖలేని మంత్రి ఒకరు ఉండటం ఎప్పుడూ మంచిదే" నన్నారు. ప్రస్తుత సందర్భంలో ఏ శాఖాలేని మంత్రి మిక్కిలి ప్రయోజనకరమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారనీ, అందుకు తాము ఆయనకు ఎంతో కృతజ్ఞులమై ఉన్నామనీ కూడా చెప్పారు.

డా॥ సింగ్వే "(ప్రస్తుత ఏర్పాటును స్థిరపరచి, శాశ్వతంచేసే ఆలోచన ఉన్నదా?

శ్రీ నెహ్రూ. ఈ విధమైన ఏర్పాటు

(5-వ పేజీ చూడుడు)

అలాస్కాలో తిరిగి భూకంపం

ఎంకరేజ్ (అలాస్కా), మార్చి 30 నిన్న అలాస్కాలో మళ్ళా తీవ్రమైన భూకంపం సంభవించింది రిక్టర్‌స్కేలుపై 8.2 గా నమోదైన ఈ భూకంపం సంభవించిన భూకంపంలో ఇంతవరకు తెలిసిన దాన్నుబట్టి ఇదే అధికారం మరణించినవారు, ఆచూకీ తెలియనివారు 82 మంది అని, 70 మంది మరణించారని నేడు అలాస్కా సైనిక అధికారులు తెలిపారు.

భూకంపంవల్ల జరిగిన ఆస్తినష్టం ఎంకరేజ్ ప్రాంతంలోనే 350 లక్షల నుండి 1 కోటి డాలర్ల మధ్య ఉన్నట్టు అలాస్కాకు అధికారి నేయబడిందని చేయరు జార్జ్ విలియమ్ చెప్పుకొచ్చారు.

అల్పసంఖ్యాకవర్గాలకు సైన్యంలో చేరే అవకాశాలు

కొన్ని తరగతులను మాత్రమే తీసుకునే పద్ధతికి క్రమంగా స్వస్తి

న్యూఢిల్లీ, మార్చి 30: భారత సైన్యంలో కొన్ని వర్గాలవారిని మాత్రమే తీసుకునే పద్ధతికి క్రమంగా స్వస్తి చెప్పబడుతుందని, అయితే ఇందువల్ల సైన్యంయొక్క శక్తిసామర్థ్యాలు ఏమాత్రం తగ్గకుండా చూచుకోవలసి వున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో విశదంచేశారు.

సైన్యంలో ఈ పని ఇప్పుడు జరుగుతూ వున్నదని, అయితే అంచెలవారీ కార్యక్రమంగా ఈ పద్ధతి అమలుజరుపబడుతున్నదని ఆయన తెలియచేశారు.

సైన్యంలోకి మనుష్యులను తీసుకొనడంలో రాష్ట్రాలు, ప్రాంతాలు, జాతికోళ్ళు దృష్టిలోకి తీసుకొనబడుతున్నాయా లేక తగినవారిని మాత్రమే తీసుకొనడం జరుగుతున్నదా అని శ్రీ జి. ఎస్. మాథుర్ ప్రశ్నించారు.

అర్హత, శక్తిసామర్థ్యాలూ—వీటినిబట్టే మనుష్యులను తీసుకొనడం జరుగుతోందే ప్రధానమైనదని శ్రీ చవాన్ చెప్పారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఉపమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు "పూర్వం ఈ ప్రాంతాలనుంచి పరిమితంగా సైన్యంలోకి మనుష్యులను తీసుకున్నారు. ఆ ప్రాంతాలనుంచి వచ్చినవర్గాలవారిని సైన్యంలో ప్రారంభించి, సైన్యంలో పద్ధతిని తొలగించడం జరుగుతోంది.

17 వ రాజ్యాంగం సవరణ బిల్లు

పార్లమెంటువద్ద కిసాన్ల అసమ్మతి ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 30 దేశం నలుమూలలనుంచి వచ్చిన 5 వేలమంది కిసాన్లు 17 వ రాజ్యాంగ సవరణబిల్లుకు అసమ్మతి తెలుపుతూ ఇవాళ పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శన చేశారు

స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన రామలీలా మైదానంలో ఇంతకితం కిసాన్ సమ్మేళనం జరిగింది. అక్కడినుండి కిసాను ఊరేగింపుగా బయలుదేరి పార్లమెంటు భవనం వద్దకు వచ్చారు ఊరేగింపుకు శ్రీ ఎస్ జి. రంగా నాయకత్వం వహించారు.

శ్రీ ఎం. ఆర్ మసాని, దయాభాయ్ పటేల్, మహారాణి గాయత్రీదేవి, ఇంకా ఇతర స్వతంత్రపార్టీ నాయకులు ఊరేగింపులో పాల్గొన్నారు

పదర్శకులలో చాలామంది తెల్లటి తంపాగాలు ధరించి స్వతంత్రపార్టీ జెండాలు, నినాదాలు వ్రాసినఅట్టలు చేత్తో పుచ్చుకున్నారు 17 వ రాజ్యాంగ సవరణబిల్లును ఉపసంహరించాలి. ఈబిల్లు కమ్యూనిజానికి దారి తీస్తుందిఅంటూ నినాదాలు చేశారు.

క్యూబా పెనామా వ్యవహారాలు

ఫుల్‌బ్రైట్ అభిప్రాయాలపై జాన్‌సన్ వ్యాఖ్యానం

జాన్‌సన్‌సిటీ, మార్చి 30 క్యూబా, పెనామా వ్యవహారాలపై సెనేటర్ ఫుల్‌బ్రైట్ వ్యక్తంచేసిన అభిప్రాయంతో తాను ఏకీభవించడంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీజాన్‌సన్ విశదంచేశారు

నిన్న ఈ విషయమై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సెనేటర్ ఫుల్‌బ్రైట్ అభిప్రాయాలు ఆసక్తిజనకంగాను, ఆలోచనను రేకెత్తించేవిగాను వున్నాయని ఆయన చెప్పారు.



సైప్రస్‌లోని సమితి సేనాధిపతి ప్రేమ్‌సింగ్ గ్యానితో సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ సైప్రస్ వ్యవహారాలపై ఇటీవల చర్చలు జరిపినప్పటి చిత్రం. —యు. పి. ఐ.]

ఇథియోపియా సోమాలియాల మధ్య యుద్ధవిరమణ ఒప్పందం

ఏప్రిల్ 1 నుంచి సరిహద్దులనుండి ఉభయదేశాల సైన్యాల ఉపసంహారం

ఖార్టూమ్, మార్చి 30:

ఇథియోపియా, సోమాలియాలు యుద్ధవిరమణకు ఆమోదించాయి. ఏప్రిల్ 1 నుంచి ఉభయదేశాల సరిహద్దులనుంచి సైన్యాలను ఉపసంహరించడానికిగూడా ఈ రెండు రాజ్యాల మధ్య ఒప్పందం కుదిరింది.

ఈ సైన్యాలు ఆ సరిహద్దుమంచి అటు 10-15 కిలోమీటర్లు, ఇటు 10-15 కిలోమీటర్లు ఉపసంహృతాలు కాగలవని ఈ సందర్భంగా వెలువడిన అధికారప్రకటన తెలియజేస్తున్నది

ఈ రెండురాజ్యాలమధ్య జరుగుతున్న సరిహద్దు తగాదాపై యుద్ధవిరమణ సమాలోచనలు మొన్న శనివారంనాటితోనే సమాప్తమైనాయి. కాని సోమాలీప్రభుత్వం సవిస్తృత ప్రకటనను ఆమోదించవలసి వున్నందువల్ల, ఆ ఆమోదంకోసం నిరీక్షణలో ఈ ఆలస్యం అయింది.

ఈ మంతనాలలో ఉభయదేశాలమధ్య సంపూర్ణమైన అంగీకారం కుదిరిందని నేటి సమిష్టి ప్రకటనలో విశదంచేయబడింది.

సోమాలీ రాజధానియైన మొగాదిషునుంచి, ఇథియోపియా రాజధానియైన అడిస్ అబాబా నుంచి వస్తున్న వార్తలనుబట్టి నిన్నగూడా ఉభయదేశాల సైన్యాలమధ్యను పోరాటం కొనసాగినట్లు తెలుస్తున్నది

ఈ సరిహద్దులలో అగ్నేయపు మూలను వున్న 'దోబో' అనే ప్రాంతంలో ఈ పోరాటం కేంద్రీకృతమై వున్నట్లు ఈ వార్తలు తెల్పుతున్నాయి

[గతవారంలో ఈ సరిహద్దుల మధ్య ప్రాంతంలోగూడా పోరాటం కొనసాగినట్లు వార్తలు వచ్చాయి]

సెనెటర్ కెనెడీ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 30 : అధ్యక్షుడు జాన్సన్, అటార్నీజనరల్ రాబర్ట్ కెనెడీల మధ్య ఎటువంటి పొరపొచ్చాలూ లేవని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ నిన్న ఒక టెలివిజన్‌గోష్ఠిలో పేర్కొన్నారు.

అధ్యక్షుడు జాన్సన్ అంటే అటార్నీ జనరల్‌కు గొప్ప గౌరవం అనిగూడా ఆయన చెప్పారు

చైనా విందుకు కైరోలో భారత రాయబారి హాజరు

పొరపాటున జరిగినట్లు నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30. అరబ్ రిపబ్లిక్ సందర్శన సందర్భంలో చైనాప్రధాని శ్రీ చౌ ఎన్‌లై ఇచ్చిన ఒక విందుకు భారత రాయబారి హాజరు కావడంపై లోక్‌సభలో నేడు సభ్యులు ఆగ్రహంతో ప్రశ్నలువేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ విందుకు వెళ్లవద్దని తంతిద్వారా రాయబారికి తెలువబడిందని, అయినా ఆయన అందులోని అంశాలను పొగపాటుగా అర్థంచేసుకుని విందుకు హాజరైనారని చెప్పారు. చైనాను సంతృప్తిపరచే విధానంగాని, ద్వంద్వ విధానాన్నిగాని, భారతప్రభుత్వం అనుసరించడంలేదని స్పష్టం చేశారు పొరపాటున మన రాయబారి హాజరయినంత మాత్రాన చైనాను సంతృప్తిపరచే విధానం అనుసరిస్తున్నట్లు భావించరాదన్నారు

శ్రీ హేంబారువామాట్లాడుతూ 1962 చైనాదాడిపిదపమనరాయబారివిందులకువెళ్లడం ఇది ప్రథమం కాదన్నారు. పెకింగ్‌లో మన రాయబార ప్రతినిధికూడా ఒకవిందుకు హాజరైనారని చెప్పారు ఇట్టిచర్యలు ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తున్నట్లు సూచించడం లేదా? అని అడిగారు

అంతకుముందు ఉపవిదేశాంగ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ జవాబిస్తూ చైనాప్రధాని సందర్శించిన దేశాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసే విందులలో పాల్గొనాలన్న ఆదేశాలు ఇవ్వబడినవని అయితే ఇది చైనావారు ఏర్పాటు చేసినవాటికి వర్తించదని చెప్పారు ఆదేశాలను పొరపాటుగా అర్థం చేసుకోవడంవల్లనే ఇలా జరిగిందని వివరించారు

"మేధాశక్తి లోపించినందునవే ఇలా జరిగిందా?" అని శ్రీ బారువా ప్రశ్నించారు శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఇది కేవలం పొరపాటుగా అర్థం చేసుకున్నందువలే జరిగిందన్నారు.

"సంజాయిషీ ఏమయినా కోరారా?" అని శ్రీయుతులు ఎస్ ఎన్ దాను, ఎల్. ఎం. సింగ్వే, మహేశ్వర్‌త్యాగి ప్రశ్నించారు

సభాపతి కల్పించుకుంటూ పొరపాటువల్ల జరిగిందని ప్రధాని చెప్పారుగదా? అని సర్ది చెప్పారు

రాయబారికి పంపిన ప్రభుత్వాదేశాల ప్రతిని ఇప్పించమని శ్రీ బారువా కోరారు. శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఈ ఆదేశాల రహస్యమైనవని, విదేశాలలోని ప్రతిరాయబారికి పంపలేదని చైనావారు పర్యటించే చోట్లకు మాత్రమే పంపడం జరుగుతోందని చెప్పారు. పదవదానికి ప్రధాని శ్రీ నెహ్రూ పిడ్డంగా వున్నప్పుడు ప్రతిని మా ఎదుట ఎందుకు వుంచరాదని బారువా అడిగారు. ఆ దేశాలు రహస్యమైనవయితే సభవారి ఎదుట వుంచవీలులేదని శ్రీ త్యాగి శ్రీకపూర్ సింగ్ అన్నారు ప్రధాని శ్రీనెహ్రూ తాము చదవగలమని ఖుల్లీ అన్నారు. "అయితే" ప్రధాని ఇష్టం, ఒక ప్రతినాకు ఎదుట వుంచడంలో వానిలేదని భావిస్తే అలాగే చేయవచ్చు" అని సభాపతి సలహా ఇచ్చారు.

ఇరాక్ అధ్యక్షుడు అబ్దుల్ సలామ్ ఆరీఫ్, ప్రధాని చైనా విందుకు వచ్చినప్పటి చిత్రం.

హిందూస్త్రీలతో పాక్ బానిస వ్యాపారం

పరిశీలనకు భారత దౌత్యప్రతినిధికి ఆదేశం; లోక్‌సభలో లక్ష్మీమీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30:

తూర్పు పాకిస్తాన్‌లో అనేకమంది హిందూ స్త్రీలను తన్కరించి వారిని అమ్మివేయటానికి అరబ్ రాజ్యాలకు పంపుతున్నారని పత్రికలలో వచ్చిన వార్త నిజమో, కాదో పరిశీలించ వలసిందిగా భారత ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లోని భారత డెప్యూటీ హైకమీషనరుకు లేఖ వ్రాసిందని నేడు లోక్‌సభలో విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ వెల్లడి చేశారు.

మార్చి 10 వ తేదీ, 11 వ తేదీల మధ్య రాత్రి దర్నాలో ఇటువంటి సంఘటన ఒకటి జరిగినట్టు ప్రభుత్వానికి తెలుసునని, ప్రభుత్వం వెంటనే జిల్లాస్థాయిలో పాకిస్తాన్ ప్రభుత్వానికి తన ఆక్షేపణ తెలియచేసిందని ఆమె చెప్పారు.

ప్రభుత్వం ఇంత ముఖ్య విషయాలలో నిజాన్ని తెలుసుకోవటంలో 'జాప్యం' చేస్తున్నందుకు అనేకమంది ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపణ తెల్పారు.

అస్త్రీలు ఎక్కడకు పంపబడ్డారోనూటిగా ఆదేశాలతోనే ప్రభుత్వం దర్యాప్తులు చేయాలని కొందరు నూచించారు.

పత్రికావార్తలోని ప్రాతిపదిక అంశాలు నిజమని తేల్చుకునేంతవరకు అలా చేయటం సమంజసంకాదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితెల్పారు

రేణూ చక్రవర్తి సూచన

పాకిస్తాన్‌కు సాంఘిక సంక్షేమ కృషిని సాగిస్తున్న మహిళా ప్రతినిధివర్గాన్ని పంపాలని పాక్, భారత దేశీయాంగమంత్రులు సమావేశమైనప్పుడు ఈ ప్రతిపాదనను పరిశీలించాలని శ్రీమతి రేణూచక్రవర్తి సూచించారు

ఈ సూచనను గూర్చి చర్చిస్తారని శ్రీ శాస్త్రి జవాబిచ్చారు

ఈ విషయం ప్రభుత్వానికి తెలియచ్చివారం, పది రోజులుమాత్రమే అయినదని శ్రీ శాస్త్రి తెల్పారు తూర్పు పాకిస్తాన్‌లోని భారత డెప్యూటీ హైకమీషనరును ఈ విషయమై పరిశీలన చేయవలసిందిగా కోరామని, అయితే అక్కడనుండి భారత్‌కు వస్తున్న కాందిశీకుల వత్తిడి ఆయనకు ఎక్కువగా ఉన్నదని, అయినా తొందరలో జవాబు పంపుదని ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆయనతెప్పారు

కాందిశీకుల విషయమై ఎటువంటి వార్తలను అణగద్రొక్కే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని శ్రీ శాస్త్రి చెప్పారు. వారు తీవ్రమైన బాధలకు గురియైనమాట నిజమని, ఈ సందర్భంలోనే ప్రధానివేశాయాంగమంత్రుల సమావేశాన్ని పాకిస్తాన్‌కు సూచించారని ఆయన తెల్పారు

పూర్తి సమాచారాన్ని తెల్పకుండా కాస్త కాస్తగా ఈ విధంగా చెప్పటం ప్రజల మనస్సులో ఆందోళనను, కోపాన్నికల్గిస్తున్నదంటూ డాక్టర్ రాం మనోహర్ లోహియా పాయింటు ఆఫ్ ఆర్డర్‌ను లేవదీశారు

సభాపతి దానిని త్రోసిపుచ్చారు. అయితే ప్రభుత్వం తొందరలో సభకు ఈ విషయమై సమాచారాన్ని అందచేయగలదని ఆశిస్తున్నామని సభాపతి అన్నారు.

ఆ మీదట వచ్చిన అనుబంధ ప్రశ్నలను సభాపతి అనుమతించలేదు.

సైప్రస్‌లో తిరిగి పోరు

సమితి అధికారి ప్రకటన

నికోషియా, మార్చి 30- వోమార్‌పిలా అనేచోట నేడు సైప్రైట్ గ్రీకులమధ్య, టర్కీవారిమధ్య పెద్దఎత్తున పోరాటం ప్రారంభమైనట్లు సమితి అధికారి ఒకరు ప్రకటించారు.

ఈ పోరాటం 10 నిమిషాలపాటు జరిగిందని, ఇందులో మిషన్‌తుపాకులుగూడా ఉపయోగింపబడినాయని తెలియవస్తున్నది.

ఇందులో ప్రాణనష్టంమాత్రం లేదు.

ముఖ్యమంత్రి, పార్టీ నాయకులకు విందు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఎస్. నంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డిని సత్కరించటానికి నిన్న ఎగ్జిబిషన్‌సంఘం ఎగ్జిబిషన్ క్లబ్‌లో విందును ఏర్పాటుచేసింది.

సంయోగ్యతుడు శ్రీ ఏ పి. సుబ్బారెడ్డి ముఖ్యమంత్రిని, శ్రీ సంజీవరెడ్డిని ఆహ్వానించారు

శ్రీ సంజీవరెడ్డి కొద్దిసేపు మాట్లాడారు. తమకు జరిపిన ఈ సత్కారానికి కృతజ్ఞత తెల్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌సంఘం ముఖ్యంగా విద్యారంగంలో అత్యంత ఉపయోగకరమైన కృషిని చేస్తున్నదని అన్నారు. కొన్ని రాష్ట్రాలలో ఇటీవల చెలరేగిన మతకల్లోలాలమగూర్చి ప్రస్తావిస్తూ ఆయన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి ఈ రాష్ట్రంలో నిర్దుష్టమైన మత సామరస్యాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నామని అన్నారు

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ వందన సమర్పణ కావించారు

విందులో పాల్గొన్న ప్రముఖుల్లో డాక్టర్ బి గోపాలరెడ్డి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ జి బ్రహ్మయ్య, శ్రీ జస్టిస్ ఎస్. కుమారయ్య, శ్రీ జస్టిస్ గోపాలరావు ఎక్బోటే, డాక్టర్ డి ఎస్. రెడ్డి ప్రభృతులు ఉన్నారు

కార్మికుల ఆస్పత్రికి ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 30 : జంటనగరాలలో కార్మికులప్రభుత్వభీమా (ఇ ఎస్ ఐ) పథకంక్రింద భీమా చేసుకున్న కార్మికులకు గాసువనల్‌నగర్‌లో నిర్మింపబడిన 150పడకల ఆస్పత్రి భవనాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు

ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. వెంకటరామప్రసాద్ అధ్యక్షతవహించారు ఆరోగ్యమంత్రి ఇ ఎస్ ఐ. డిస్పెన్సరీకి శంకుస్థాపన చేశారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి గురుమూర్తి ఆస్పత్రి సిబ్బంది వసతిగృహాలను ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి ఉపన్యసిస్తూ సంఘంలోని బలహీనవర్గాలను, కష్టాలను ఎదుర్కొంటున్నవారిని కాపాడటం ప్రతిఒక్కరి విధి అని అన్నారు. ఈ పథకం మరోపెద్ద పథకానికి నాంది మాత్రమేనని, భవిష్యత్తులో సాంఘిక భద్రత చర్యలు ఇంతకన్నా ఎక్కువ ప్రాముఖ్యతను పొందగలవని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు

కార్మికుల ప్రభుత్వ భీమాసంస్థ డైరక్టరు — జనరల్ శ్రీ పి. ఎస్. రాజన్ స్వాగతోపన్యాసాన్ని చదివారు. వైద్య సర్వీసుల డైరక్టరు డాక్టర్ ఎ. టి. ఎం. అబ్దుల్ అంధ్రప్రదేశ్‌లో ఇ ఎస్ ఐ పథకం ఎలా పనిచేస్తుందో శ్రీ వివరించారు.

దక్షిణ వియత్నాంలో నిర్బంధ సైనిక సేకరణ

అమెరికా ఖర్చుతో: రక్షణ మంత్రి మెక్‌నమారా వెల్లడి

వాషింగ్టన్, మార్చి 30: వీట్‌కాంగ్ బలాలతో పోరాటం సాగించేందుకుగాను దక్షిణ వియత్నాం ప్రధాన మంత్రి మేజర్ జనరల్ న్గుయెన్ ఖాన్ నిర్బంధ సైనిక సేకరణకు పెద్దదెత్తున దిగనున్నారని, ఇందునిమిత్తం అయ్యే ఖర్చు అంతా అమెరికా రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా నిన్న వెల్లడి చేశారు.

ఒక టెలివిజన్‌గోష్ఠిలో పాల్గొంటూ శ్రీ మెక్‌నమారా ఇంకా ఇట్లా అన్నారు "దక్షిణ వియత్నాం ప్రధాని ఇందుకుగాను ఒక శాసనాన్ని అమలు చేస్తారు దీని ప్రకారం సైన్యంలోకి అదనంగా 50 వేలమంది చేర్చుకుంటారు వీరికి భజన పరిహారం మొదలైన ఖర్చులకుగాను అయ్యే మొత్తాన్ని దక్షిణ వియత్నాం ఎంతమేరకు భరించలేదో, అంత మేరకు అమెరికా సహాయం చేస్తుంది. ఇందు నిమిత్తం 50 మిలియన్ డాలర్లు ఆర్థికంగా ఖర్చు కాగలదని అనుకుంటున్నాము."

క్రీడారంగం

మదరాసు జట్టు పై సికింద్రాబాద్ గెలుపు

నాగ్‌జీ అమర్సీ ఫుట్‌బాల్ టూర్నమెంట్ : ఇ. ఎం. ఇ. ఆటగాడు బీర్ బహదూర్ 'హాట్ ట్రిక్'

కాలికట్, మార్చి 29: నేటి నాగ్‌జీ అమర్సీ మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్లో నేడు బీర్ బహదూర్ వరుసగా మూడుగోలులు సాధించిన ఫలితంగా, సికిందరాబాద్ ఇ. ఎం. ఇ. సెంటర్, మదరాసుకు చెందిన వింకో స్పోర్ట్స్ క్లబ్ ను 3-1 గోలులతో ఓడించగలిగింది.

వింకోకు లభించిన ఆ ఒక్కగోలును పెరుమాళ్ళు కొట్టారు. విజేతలైన సికిందరాబాద్ ఆటగాండ్రు అన్నివిధాలా చక్కని ఆట ప్రదర్శించారు. వింకోజట్టుగూడా బాగానే ఆడారుగాని గోలుకాగల పెక్కు అవకాశాలను చేజేతులా జారవిడుచుకున్నారు.

బొంబాయికి ఇరానీ ట్రాఫీ

అనంతపురం, మార్చి 29: ఇక్కడ మూడురోజులుగా సాగుతున్న క్రికెట్ మ్యాచిలో నేడు తేనీటి సమయానికిముందు బొంబాయి, శేషభారత్‌ను 109 పరుగులతో వోడించి ఇరానీ ట్రాఫీని దక్కించుకున్నది.

బొంబాయి మూడు సంవత్సరాలుగా యీ ట్రాఫీని గెల్చుకుంటున్నది.

లంచినేకు ఏడువికెట్ల నష్టానికి 93 పరుగులు చేసిన శేషభారత్ తేనీటిసమయానికొద్ది నిముషాలముందు 157 పరుగులకు ఆలవుటైంది.

బొంబాయి స్పిన్నర్‌గుప్తే రోజంతా అద్భుతంగా బౌలింగ్‌చేసి ఎనిమిదివికెట్లు తీసుకున్నారు. ఆయన బౌల్‌చేసిన 23.5 ఓవర్లలో ఎనిమిది మెయిడెన్లు.

స్కోరు : బొంబాయి-మొదటి ఇన్నింగ్స్: 204 (సి. పటౌకర్ 34, డి. ఎస్. సర్దేశాయ్ 41, ఆర్. జి. నడ్‌కర్ని 60, ఎ. ఎల్. వాడేకర్ 30, బి. ఎస్. చంద్రశేఖర్ 56 కు మూడు, సి. జి. బోర్డే 27 కు మూడు.)

శేష భారత్ : మొదటి ఇన్నింగ్స్ 83 (బి. ఎస్. గుప్తే 26 కు మూడు, ఆర్. జి. నడ్‌కర్ని 11 కు అయిదు.)

బొంబాయి : రెండవ ఇన్నింగ్స్-145. (సి. ఎ. మంకడ్ 29, బి. ఎస్. చంద్రశేఖర్ 41 కు ఏడు, వి. సుబ్రహ్మణ్యం 29 కి మూడు.)

శేషభారత్ : రెండవ ఇన్నింగ్స్-ఎఫ్. సి. గడుక్వాడ్ 0; బి. కె. కుందరన్ 11; ఎం. ఎల్. జైసింహా 4; ఆర్. ఎస్. మర్తీ (రనవుట్) 3; హనుమంత్‌సింగ్ 6; సి. జి. బోర్డే 0; వి. సుబ్రహ్మణ్యం 4, ఖాన్‌స్లే 59; సి. సి. పాద్దార్ 52; బి. ఎస్. చంద్రశేఖర్ 2; పాలీజ్ ఖాన్ (నాటవుట్) 1; ఎక్స్‌ట్రాలు 15 మొత్తం 157.

వికెట్లు నష్టమైన దశలు:- 1-2, 2-6, 3-10, 4-16, 5-16, 6-22, 7-31, 8-152, 9-156.

బొంబాయి బౌలింగ్: దేశాయ్ 3-2-1-0; నడ్‌కర్ని 36-18-49-0; గుప్తే 23.5-8-48-8; దివాడ్‌కర్ 12-2-37-1; మంకడ్ 4-0-7-0.

'పాటియాలా హాకీ టెస్టు'

పాటియాలా, మార్చి 29: నేడిక్కడ జరిగిన మూడవ హాకీటెస్టులో, భారతదేశం, జపాన్‌ను 2-0 గోలులతో ఓడించింది.

ద్వితీయార్ధంలో లభించిన యీ రెండు గోలులను సెంటర్ ఫార్వర్డ్‌పాల్ బిందర్‌సింగ్ లెఫ్ట్‌బ్యాక్ ధరమ్‌సింగ్‌లు సాధించారు.

ఇక్కడి యాదవేంద్ర స్టేడియంవద్ద జరిగిన యీ టెస్టు పోటీని మాచేందుకు పదివేల మంది జనం వచ్చారు.

బెంగుళూరు టెస్టు డ్రా

బెంగుళూరు, మార్చి 29: దేశంలో పర్యటిస్తున్న జపాన్ మహిళల హాకీజట్టు, యీ సాయంత్రం ఇక్కడి కంఠీరవ స్టేడియం వద్ద జరిగిన ఆరవ టెస్టులో భారత్‌తో 'డ్రా' చేసుకొని తన అధిక్యతను నిలుపుకొన్నది. ఈ ఆటలో ఎవరూ ఒక్క గోలు గూడా చేయలేదు. జపాన్ బాలికలు అద్భుతంగా ఆడి అన్నివిధాల భారత్‌కంటె మిన్న అనిపించుకున్నారు.

కాలికట్ ఫుట్‌బాల్: సికిందరాబాద్ గెలుపు

కాలికట్, మార్చి 28: నేటి నాగ్‌జీ అమర్సీమెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో సికిందరాబాద్‌టీము ఇ. ఎం. ఇ. సెంటర్, కానూర్‌జట్టుకి స్టార్స్ వో 3-2 గోలులతో వోడించి క్వార్టర్ ఫైనలులో ప్రవేశించింది.

సికిందరాబాద్‌జట్టుతో రామస్వామి రెండు గోలులు, బీర్‌బహదూర్ ఒకగోలు చేశారు.

శ్రీకాకుళం రెవిన్యూశాఖ ఆటల పోటీలు

శ్రీకాకుళం, మార్చి 27: శ్రీకాకుళం జిల్లా రెవిన్యూశాఖ 11 వ వార్షిక ఆటల పోటీలు ఇటీవల యిక్కడ శ్రీ జి. హనుమంతనాయుడు ఉత్తర విశాఖ పోలీసు సూపరింటెండెంట్) అధ్యక్షతను జరిగినవి.

కలెక్టర్ యూనిట్‌కు ఛాంపియన్‌షిప్ శ్రీకాకుళం ఆర్. డి. ఓ. యూనిట్‌కు రోలింగ్‌కప్ లభించినవి.

టేబుల్ టెన్నిస్

బొంబాయి, మార్చి 29: ఇక్కడ జరిగిన టేబుల్ టెన్నిస్ రెండు టెస్టు పోటీలో యుగోస్లావియా, భారత్‌ను 5-2 మ్యాచీలతో వోడించింది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 30: శ్రీకొత్తూరు సీతయ్యగువ, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. నవ్వబియ్యం	
2. దొడ్డుబియ్యం	
3. ఆక్కులుబియ్యం	
4. నంబరు19 బియ్యం	
5. గొటి బియ్యం	
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
10. ఢిల్లీలోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	49/50
12. దాసీ జొన్నలు	40/44
13. పచ్చ జొన్నలు	39/41
14. పసుపు	114/134
15. కందులు	73/75
16. ఎర్రకందులు	63/70
17. పెసలు	64/72
18. మినుములు	64/68.25
19. లంకలు	
20. శనగలు	58.00
21. ఉలవులు	34/34:50
22. బిల్లము	55/66
23. మిర్చి	140/212
24. చింతపండు	60/85
25. ఆలి గడ	10/16 50
26. గోధుమలు	60/85
27. తీర్రగోధుమలు	
28. మక్క గోధుమలు	58/60
29. కుసుమలు	54/58.00
30. నువ్వులు	120/130
31. ఇలాతి పలుకు చిన్నవి	80/88
32. ఇలాతి పప్పు పెద్దది	116/117
33. ఆముదాలు	63/64
34. పత్తి గింజలు	35/39
35. మానె	19.50/19.75
36. పెద్ద కందిపప్పు	98/100
37. చిన్న కందిపప్పు	87/94
38. పెసరపప్పు	90/94
39. శనగ పప్పు	92/98
40. సీన శనగ పప్పు	70/72
41. మినపప్పు	81/82
42. లంక పప్పు	62/66
43. ధనియాలు	115/120
44. ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 30: నుమ్రదాల రాఘవులుగారి తండ్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 43080.

1. వెండి 1కిలోగ్రాము రు. 250-00
2. వెండి 10 గ్రాములు రు. 2-60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మార్చి 30: వెండి కిలోగ్రాం రు. 262.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు. 2.65

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 196.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు. 29.25

ఆముదం

(100 కిలో (గ్రా)
తిరువత్తూరు రు. 153.00

వేరుశెనగకాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం
బోల్డు
మపీరియర్
కిలాలవు వంట రు. 81-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రా)
క్రీలన్ యం. యస్. రు. 47.25
ఆరోస్ రు. 46.25
రాజా రు. 46.25



ఢిల్లీలోని దక్షిణభారత నటీనట సమాఖ్యవారు ఇటీవల శ్రీ న్యాయపతి రాఘవేంద్రరావు దర్శకత్వాన ప్రదర్శించిన "దైవశాసనం" అనే నాటకంలో పాల్గొన్న నటీనటులు, ఇతర సభ్యులు.

ఉద్యోగాలకు హిందీ పరీక్ష భాష

1965 సెప్టెంబర్ గడువుపై మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 25: 1965 సెప్టెంబర్‌నుంచి యు. పి. ఎస్. సి. పరీక్షలకు హిందీ తప్పనిసరియగు.

భాషగా (అప్పర్ మీడియస్) వెయ్యడం పై ఇటీవల రష్ట్రపతి ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వంలో దేశీయాంగమంత్రి చేసిన విన్నయంపై నేడు లోక్‌సభలో సభ్యులు ప్రశ్నలు వేశారు.

దేశీయ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ పాటి శ్రీ పాండే ప్రశ్నలకు సమాధానమిస్తూ 1965 సెప్టెంబర్‌లోగా ఇంగ్లీషు, హిందీ జవాబు పత్రాలను ఒక ప్రమాణంలో నిలువ కట్టడానికి నిర్ణీతులు కనుగొనబడితే ఆతేదీ నుంచి ప్రభుత్వ పరీక్షలను హిందీని ప్రత్యామ్నాయాధివరీక్షా భాషగా అమలుపరచేందుకు ముఖ్యమంత్రులు అంగీకరించారన్నారు.

హిందీ ప్రాంతాలవారు తమ అభ్యర్థుల కంటె బాగా వ్రాయకలుగుతారని హిందీయేతర ప్రాంతాలవారు, టెక్నికల్ పుస్తకాలు లేకపోవడంవల్ల తాము బాగా వ్రాయలేకపోవచ్చునని హిందీ ప్రాంతాలవారు చెప్పివున్నారని, ఈసారి జరిగే ముఖ్యమంత్రుల సభలో మధ్యేమార్గం ఒకటి ప్రతిపాదించబడగలదని తెలియజేశారు.

1965 సెప్టెంబర్ గడువు వివేకవంతమైనదా? అని ఎస్. జి. రంగా ప్రశ్నించారు.

ప్రభుత్వం అవిచేక విర్ణయ మేదీ చెయ్యలేదని శ్రీ పాటి బదాలిచ్చారు. అన్నిపాంతాలు అమరినమరేవో చూసుకొనడంలో నిష్ణాత కలదన్నారు.

శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రశ్నకు సమాధానమిస్తూ అఖిల భారత ఉద్యోగ పరీక్షలకు ప్రాంతీయ భాషలుకూడా ప్రవేశపెట్టితే ఉద్యోగాల అఖిల భారత స్వరూపం పోగలదని ముఖ్యమంత్రులు భావించారన్నారు.

గోరఖ్‌పూర్‌లో రెండుసార్లు ప్రేలుడు

గోరఖ్‌పూర్, మార్చి 23: నేటి ఉదయం ఇచ్చటి ప్రభుత్వ రోడ్డువేస్ బస్సు స్టేషను వెలువల వెంట వెంటనే రెండు సార్లు ప్రేలుడు సంభవించింది.

వీధి తుడిచేవాడు ఒక చెత్తకుప్పకునిప్పంటించినప్పుడు ప్రేలుళ్లు జరిగాయని పోలీసులు తెల్పారు.

తర్వాత పోలీసులకు అప్పగించాలని అనుకుని ఉన్న గోడ నమీపంలో ఒక చేతి బాంబు దొరికింది. బస్సుస్టేషను ఆవరణ లోపల కాంటీను వెనుక రెండు ప్రేలుడు పదార్థాలు కనబడ్డాయి.

గత మార్చి 13 తేదీన ఈశాన్య రైల్వే బ్రిడ్జి పర్యుషావులో జలాశయం క్రింద ఒక చేతి బాంబు కనబడింది.

రాష్ట్రవార్తలు

అమెరికా గోధుమల నౌకకు ప్రమాదం

విశాఖకు 15 మైళ్ళలో దరితట్టినవైనం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 27: ఇక్కడికి 15 మైళ్ళలోని నంతవల్లి రాళ్లవద్ద "ఎస్. ఎస్. వాబక్" అనే నౌక దరితట్టినందున ఓడకు కిందివైపువుండే రెండు 'టాంకులు' దెబ్బతిన్నవి. ఇందువల్ల ఓడకుమార్గము కల్గిన నష్టము రు 50 వేలని అంచనా వేయబడినది.

ఈ నౌక అమెరికా పతాకముతో 4500 టన్నులు ప్రభుత్వంతాలూకు గోధుమలు కలకత్తా రేవుకు తీసుకుపోతుండినది. కలకత్తా రేవులో ఈ గోధుమలు దించవలసివున్నది.

పై ప్రమాదఫలితంగా 'టాంకు'లోకి నీళ్లు వచ్చాయి. ఓడ ప్రక్కభాగాలుకూడా దెబ్బతిన్నవి. ఇందువల్ల సక్రమంగా నడిచేస్థితిలోనున్న ఓడ విశాఖపట్నం రేవుకు వచ్చింది. వీళ్ళ పాలైన గోధుమలను ఇక్కడ వోడనుంచి దించుతున్నారు. ఎంతవరకు గోధుమలు నష్టమైంది యింకా మదింపు వేయలేదు. ఈ నౌక తాలూకు పైస్రేటు సంస్థవారు వోడకు మరమ్మతులు చేస్తున్నారు.

6 గురు సత్యాగ్రహులకు 3 నెలలు శిక్ష

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, మార్చి 28: ఈనెల 20 వ తేదీన స్థానిక తాలూకా ఆఫీసువద్ద పికెటింగ్ జరిపి సత్యాగ్రహం చేసిన క్రింది 6 మందికి భారత శిక్షాస్మృతి 143, 447 సెక్షన్ల క్రింద, భారత రక్షణ నిబంధనలు 41 క్రింద వరుసగా 1 నెల, 1 నెల, 3 నెలలు శిక్షలను జిల్లా మున్సబు మేజిస్ట్రేటు నిన్న విధించారు. ఈ మూడు శిక్షలు ఏకకాలములో అనుభవించాలని మేజిస్ట్రేటు తీర్పులో పేర్కొన్నారు.

శిక్షించబడినవారు: శ్రీయుతులు పర్వతనేని లక్ష్మణరావు, చలపాని వీరరాఘవయ్య, చింతపల్లి శేషగిరిరావు (స్వతంత్రపార్టీ), చల్లగుళ్ల సత్యనారాయణమూర్తి, చౌదరి, బూలాగ సింహాచలం, మిక్కా పాండుకిరావు (భారతీయ జనసంఘ్‌పార్టీ).

ఖమ్మం - చింతకాని జంటరైలుమార్గం

విజయవాడ, మార్చి 28: ఖమ్మం, చింతకానిమధ్య జంటరైలుమార్గం నిర్మాణము పూర్తయింది. గుడ్సురైళ్లు తిరిగేందుకు ఈ జంటరైలు మార్గానికి సెంట్రల్ రైల్వే (సికిందరాబాద్) డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వై. మనోహర్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడ-కాజీపేట సెక్షన్‌లో పెద్ద వంతెన నిర్మాణం పని జరుగుతున్నది. 1964 ఆళ్ళకు ఎర్రుపాలెం - ఖమ్మం మధ్య జంటరైలుమార్గము నిర్మాణము పూర్తవుతుందని తెలుస్తోంది.

శ్రీకాకుళం జిల్లా ఎన్. జి. ఓ. లసభ

శ్రీకాకుళం, మార్చి 25: ఆంధ్రప్రదేశ్ నాన్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘాదేశానుసారము గత శుక్రవారం స్థానిక పౌన్యాలు ఆవరణలో 8 విధముల ఉద్యోగస్తులు సుమారు 1000 మంది జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ ఎ.ఎల్.ఎన్. రాజు అధ్యక్షతన సమావేశమైనారు. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కె. ఆర్.ఎన్. శర్మ 1952 నుండి ఎన్.జి.వో. ల జీతనాభివృద్ధి ప్రయత్నాలను వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ 5.,6 రూపాయల హెచ్చింపు ఇప్పటి అధికధరలకు ఏమాత్రమునుగుణంగా లేదన్నారు. కనీసం రు. 10, 15 లు అయినా ఇవ్వనప్పుడు ఈ ఉద్యోగులు చాలా అసంతృప్తిని పొందక తప్పదన్నారు.

ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్.టి. పి.సి. కూర్మాచార్యులు మాట్లాడుతూ "అనామలీస్ కమిటీ" చేసిన అవకతవకలను వివరించారు. పోస్టులు, తదితర శాఖల తరపున ఆయా ఉప సంఘాల అధ్యక్షులుకూడా ఉపన్యసించారు. తదనంతరం రాష్ట్ర ఎన్.జి.వో. ల సంఘం చేసిన చేతన నిర్ణయాన్ని బలపరుస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. (స్వ.వి.)

తుని, మార్చి 28: తుని పురపాలక సంఘము పన్నులను మాటికి మారుపరుస్తూ పన్నులు వేసినది. ఇంకుకు రివెన్యూ ఇన్స్పెక్టరుగా, బిల్ కలెక్టర్లను మునిసిపల్ కమిషనర్ (వాసీంచాడు; తప్పు చెల్లింపుదారులను అభివర్ణించారు.

మద్రాసు వార్తలు

సుప్రభాతం పఠన పోటీ

మద్రాసు, మార్చి 30: సుప్రభాతం పఠన వార్షిక పోటీ ఏప్రిల్ 19 వ తేదీ ఉదయం 10 గంటలకు తిరుపతి-తిరుమల దేవస్థానం సమాచార కేంద్రం (19, రాయపేట హైరోడ్డు) లో నిర్వహించబడును. పోటీలో పాల్గొనదలచినవారు, తమ పేర్లను పై సమాచార కేంద్రానికి ఏప్రిల్ 10 వ తేదీలోగా తెలియజేయాలి.

తటాకాల పునరుద్ధరణ

మద్రాస్, మార్చి 29: సాగు నిమిత్తము నీటిని నిల్వ చేసే నిమిత్తము తటాకాలలో పూడి తీయించి పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వము నిశ్చయించింది. ఆహారోత్పత్తిని అధికము చేయుటకు ఈ చర్యను సంకల్పించారు. వర్తమాన సంవత్సరంలో ఈ పథకంనకు రు. 1,548,000 లు కేటాయించి ఉన్నారు 1963-64లో రు. 522,000 లక్షలే కేటాయించారు. ఈ అదనపు కేటాయింపు సరిగమముగా అదనముగా 420 ఎకరాలు సాగులోకి వచ్చి 255 టన్నుల ఆహారధాన్యాలు ఎక్కువగా పండగలవని భావిస్తున్నారు. రాష్ట్రంలో 37,000 చెరువులు ఉన్నాయి. 2,070,000 యకరాలు సాగవుతున్నాయి.

బ్రిటిష్ కౌన్సిల్ కార్యాలయం కొత్త భవనంలోనికి మార్పు

మద్రాస్, మార్చి 28: మద్రాస్‌లోని బ్రిటిష్ కౌన్సిల్ (గ్రంథాలయమూ, ప్రాంతీయ కార్యాలయమూ మవుంట్ రోడ్‌లోని 150 — ఎ నంబరు భవనంలోకి మార్చి 31 వ తేదీన మారుతవి. కొత్త ఈ భవనంలో ఈ కార్యాలయాల ప్రారంభోత్సవం మంగళవారం సాయంకాలం అయిదింటికి మద్రాస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్. ఎ.ఎల్. ముదలియార్ చేస్తారు.

బ్రిటిష్ కౌన్సిల్‌కు అద్దెకు ఇచ్చేందుకని ఖన్‌రాజ్ మాన్షన్‌కు వెనుక వైపున ఈ కొత్త భవనాన్ని మద్రాస్ లోకల్ బ్రాంచి అథారిటీ నిర్మించినది.

పరారీలో వున్న అంతకుని కాల్చివేత

సేలం, మార్చి 28: అయిదు సంవత్సరాల నుండి పోలీసులను తప్పించుకుంటూ ఉన్న మమ్మతియాన్‌ను గత రాత్రి సికలరునట్టి (గ్రామ నివార్లలో కాల్చి చంపి వేశారు.

మమ్మతియాన్, అతని ముఠా కలిసి 1959— ఆగస్టు 2 వ తేది రాత్రి ఒమలూరు తాలూకా మేచేరిలో 9 మందిని హత్య చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులో 5 గురు నేరస్తులకు మరణ శిక్ష విధించడము, ఉరితీయడము జరిగింది. అయితే మమ్మతియాన్, అతని సోదరుడు ఉమయాన్‌లు తప్పించుకొని పోయారు. కాని దరిమిలా మయాన్ ను కాల్చి చంపివేశారు. వీరి అనుచరులైన కన్నుస్వయాన్, గోవిందన్‌లను మెట్టూరు దగ్గర ముందకైమలైలో కాల్చి చంపి వేశారు. మరొక అనుచరుడు లక్ష్మణన్‌ను గత జూలైలో మధ్యేశ్వరన్ మలై దగ్గర కాల్చి చంపేశారు.

హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్‌కు బ్రిటిష్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు

మద్రాస్, మార్చి 28: హైదరాబాద్ సెంట్రల్ ఇన్‌స్ట్రక్షన్ బ్రాంచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధ్యాపకుడుగా బ్రిటిష్ సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు శ్రీ డి. కిన్నత్‌జాయ్ మేనుంచీ పని చేస్తారు.

శ్రీ కాయ్ వయస్సు 41 సంవత్సరాలు. ఉత్తర ఇంగ్లండ్ పుట్నీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీరుగా 1957 నుంచీ పని చేస్తున్నారు. గతంలో ఎన్నారంగా ఇంజనీరింగ్ విభాగం అధిపతిగా ఉంటున్నారు.

కాంగ్రెసుపార్టీ సమన్వయ సంఘం సమావేశం

మద్రాస్, మార్చి 28: రాష్ట్రంలో శాసన సభ వ్యవస్థ విభాగాల సమన్వయమునకు గాను అఖిల భారత పథకము ప్రకారం ఏర్పాటు అయిన సమన్వయ సంఘం ప్రథమ సమావేశం నేడు సత్యమూర్తి భవన్‌లో జరిగింది. సమావేశానికి శ్రీ మొరార్జీ దేశాయ్ పర్యవేక్షకులుగా హాజరైనారు. జిల్లాలకు, లవిసీలకు సంబంధించిన ఏర్పాటు ఏ విధంగా పరిష్కరించాలో, ఇప్పటికన్నా ఇంకా అధికంగా ఏమి జరగాలో సమావేశములో పరిశీలన జరిగినట్లు శ్రీ మొరార్జీ చెప్పారు.

కార్పొరేషన్‌కు హరిజన సభ్యుల కోఆప్షన్

మద్రాస్, మార్చి 28: నేడుజరిగిన ప్రత్యేక సమావేశములో డి.యం.కె. ప్రతిపాదించిన నలుగురు హరిజన అభ్యర్థులు (శ్రీయుతులు తులకనన్, సుబ్రహ్మణ్యన్, తమిళమణి, శ్రీమతి మంగళక్ష్మి) ని కార్పొరేషన్ సభ్యులుగా చేర్చుకో బడ్డారు. వీరు 'మహాజన్' పోటీలో కాంగ్రెసు అభ్యర్థులను వోడించారు.

మద్రాస్ శాసన పరిషత్ ఎన్నికలు

మద్రాస్, మార్చి 28: అయిదుగురు కాంగ్రెసు అభ్యర్థులు, ఇద్దరు డి.యం.కె. అభ్యర్థులు శాసనసభ నియోజకవర్గములు పరిషత్ సభ్యులుగా ఎన్నికైనారు. గెలిచిన అభ్యర్థులు: శ్రీయుతులు ఆర్. వెంకట్రామన్, యం.ఏ. మాణిక్యవేలు, శ్రీమతి లక్ష్మీ కనకమూర్తి, మోహన్‌లాల్ మెహతా, యం. యస్. రాజులు (కాంగ్రెసు) శ్రీ పి.వి. పిచ్చయమ్ శ్రీ యస్.వి. నటరాజన్ (డి.యం.కె.) 207 మంది సభ్యులకు 200 మంది వోట్లు పోలైనారు.

మైనింగ్ కంట్రాక్టర్లపై ఆరోపణలు

శాసనసభ అంచనాల సంఘం సిఫార్సు

హైదరాబాద్, మార్చి 28: [illegible] లో గంధ్రాయి వద్ద మడి ఇనుము త్రవ్వకాలలో ప్రభుత్వ ద్రవ్యాన్ని దుర్వినియోగం చేసినట్లు కంట్రాక్టరు పై వచ్చిన ఆరోపణను సూక్ష్మ విచారణ జరిపించాలని రాష్ట్రమైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నివేదికలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ తాలూకు అంచనాల సంఘం ప్రభుత్వానికి సిఫార్సుచేశారు.

ఈ విచారణను మైనింగ్ కార్పొరేషన్‌తో సంబంధంలేని ఉద్యోగికి వప్పగించాలని కూడా అంచనాల సంఘం మాచించింది. సంఘం నివేదికను అధ్యక్షుడు శ్రీ టి. విరాజప్పుడు నేడు సభకు అందజేశారు. సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు.

కార్పొరేషన్‌కు పూర్తికాలం వినియోగించి పనిచేసే అధ్యక్షుడు, డైరెక్టరు ఉండాలని సిఫార్సు చేశారు. డైరెక్టర్లు పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక వ్యవహారాలు తెలిసినవారుగనూ పరిపాలనాదక్షులుగనూ ఉండాలని అన్నారు.

1963 ఆగస్టు 31 వ ఒక కంట్రాక్టరుకు (పేరణ్ 'యానిటేజగా' ఇచ్చిన రు. 1,61,830 లను ఈ మొత్తము చెల్లించుటకు బాధ్యులైనవారినుండి రాబట్టాలని చెప్పారు.

విమానబలం: నూతన శక్తికి చిహ్నం

కోయంబత్తూరు, మార్చి 28: భారతదేశ విమానబలం దేశం యొక్క నూతనమయిన శక్తికి ఒక చిహ్నమని రక్షణ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు విమానబల నిర్వహణ కళాశాల వేడుకల సభలో అన్నారు. (గ్రౌండ్ డ్యూటీ అధికారుల న్యాయాలు, సైనిక వందనం స్వీకరించాక జరిగిన ఈ సభలో శ్రీ చవాన్ ఈ అధికారులు నేలమీద పని చేస్తున్నా వాయు మార్గంలో ఉండేవారికి ఎంతో సహాయం చేయగలరని, చేస్తున్న కృషి దేశానికి, ప్రజలకు జనకరమని వర్ణించారు. వీరు శిక్షణ గడ్డు సమయాలలో ఎంతో కరం కాగలదని చెప్పారు. [illegible] నుశిక్షితులు, సమఘటితులు, [illegible] దరిని చూస్తుంటే తమ కెం[illegible] కలుగుతోందని తెలిపారు.

అనంతరం కేడెట్లకు పతకాలు కరించారు. పైలట్ ఆఫీసరు ఆర్. జి.పి. కాళ్వప్ లకు ట్రాఫీలను [illegible]

అమలాపురం పోస్టాఫీసు

అమలాపురం, మార్చి 30: స్థానిక పోస్టు-పోస్టాఫీసు ఏప్రిల్ 1 నుండి హైడ్యుల్ పైలెవ్ (గ్రేడ్ గల హెడ్ పోస్టాఫీసుగా మార్చబడుతుంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

బుధవారం, ఏప్రిల్ 1

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ. 6-30 మ ప్రభాతం 6-45 భక్తిరంజని 7-15 టి. ఎల్. ప్ర నాంబ 7-45 జి. వి. శ్రీరాములు: సితార్ 8-15 లలిత సంగీతం 8-30 మండాబలరామశర్మ: వేణువు.
మ. 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళ సమాజం 1-30 జి. వి. శ్రీరాములు: సితార్ 2-00 బి వరె.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 కన్నడ శ్రోతలకు 7-15 (ప్రసంగం హిందీ) 7-30 బి వరె 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీవరె 10-00 హాస్యరచన (ఉర్దూ) 10-15 జి. వి. శ్రీరాములు సితార్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(252.1 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)
ఉ॥ 6-30 ఏ వరె 7-45 ప్రసార సమాప్తి.
(49.02 మీటర్లు)
8-00 ఏ వరె 9-00 ప్రసారసమాప్తి.
(42.02 మీటర్లు)
మ॥ 12-30 ఏ వరె 2-00 టి. ఎల్. ప్రసారాంబ
(60.12 మీటర్లు)
సా॥ 6-00 ఏ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 8-00 ఏ వరె 9-45 మంగా బలరామశర్మ: వేణువు 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు).
ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 7-15 టి. ఎల్. ప్ర నాంబ 7-45 జి. వి. శ్రీరాములు: సితార్ 8-15 లలిత సంగీతం 8-30 మండాబలరామశర్మ: వేణువు.
మ. 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళ సమాజం 1-30 జి. వి. శ్రీరాములు: సితార్ 2-00 బి వరె.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 కన్నడ శ్రోతలకు 7-15 (ప్రసంగం హిందీ) 7-30 బి వరె 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీవరె 10-00 హాస్యరచన (ఉర్దూ) 10-15 జి. వి. శ్రీరాములు సితార్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ. 6-30 మ ప్రభాతం 6-45 భక్తిరంజని 7-15 టి. ఎల్. ప్ర నాంబ 7-45 జి. వి. శ్రీరాములు: సితార్ 8-15 లలిత సంగీతం 8-30 మండాబలరామశర్మ: వేణువు.
మ. 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళ సమాజం 1-30 జి. వి. శ్రీరాములు: సితార్ 2-00 బి వరె.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 కన్నడ శ్రోతలకు 7-15 (ప్రసంగం హిందీ) 7-30 బి వరె 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీవరె 10-00 హాస్యరచన (ఉర్దూ) 10-15 జి. వి. శ్రీరాములు సితార్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(252.1 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)
ఉ॥ 6-30 ఏ వరె 7-45 ప్రసార సమాప్తి.
(49.02 మీటర్లు)
8-00 ఏ వరె 9-00 ప్రసారసమాప్తి.
(42.02 మీటర్లు)
మ॥ 12-30 ఏ వరె 2-00 టి. ఎల్. ప్రసారాంబ
(60.12 మీటర్లు)
సా॥ 6-00 ఏ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 8-00 ఏ వరె 9-45 మంగా బలరామశర్మ: వేణువు 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు).
ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 7-15 టి. ఎల్. ప్ర నాంబ 7-45 జి. వి. శ్రీరాములు: సితార్ 8-15 లలిత సంగీతం 8-30 మండాబలరామశర్మ: వేణువు.
మ. 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళ సమాజం 1-30 జి. వి. శ్రీరాములు: సితార్ 2-00 బి వరె.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 కన్నడ శ్రోతలకు 7-15 (ప్రసంగం హిందీ) 7-

కార్యనిర్వాహకవర్గం న్యాయ స్థానాలమధ్య సంబంధాలు

ముఖ్యమంత్రి సలహా : ద్రవ్యవినియోగ బిల్లు పరిశీలనానంతరం పరిషత్ సమావేశం వాయిదా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 : "కార్యనిర్వాహక వర్గము, శాసనసభ్యులు, న్యాయ స్థానాలు పరస్పరము గౌరవించుకుంటూ, తమతమ పరిధులలో వ్యవహరించడము శ్రేయస్కరం. అంతేగాని ఒకరిని మరొకరు చులకనగా చూడటం అనర్థము. ఎవరు ఎక్కడ మాట్లాడినా రెండవ వాడిని గౌరవించే విధంగా వుండాలి"అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత రాత్రి శాసనపరిషత్‌లో చెప్పారు.

ద్రవ్య వినియోగ చట్టంపై పరిషత్‌లో జరిగిన చర్చకు సమాధానము చెపుతూ ఆదృష్ట వశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో ఈమూడువిభాగాలు సామరస్యముగా పనిచేస్తున్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తపరచారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలాఅన్నారు."ప్రజా స్వామ్యానికి కార్యనిర్వాహకవర్గము, న్యాయ స్థానాలు, శాసనసభలు అన్ని అత్యంత ప్రాముఖ్యము కలవి. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే ధోరణి మంచిదికాదు. ఎవరి పరిధులో వారు వ్యవహరించినప్పుడే అంతా సుఖప్రదంగా ఉంటుంది. ఎవరి హక్కులు వారికి ఉన్నాయి. ఎవరు మాట్లాడినా రెండవ వారిని గౌరవించేటట్లుగా ఉండాలి. అంతేగాని అహంకారధోరణి కూడదు. ప్రజాస్వామ్యంలో శాసనసభ అత్యున్నతమైన సంస్థ. ప్రజల యొక్క మనోభీష్టము శాసనసభలో లేదా పార్లమెంటులో ప్రతిఫలించి ఉన్నది. మనము శాసనసభలో కాని శాసనపరిషత్‌లోకాని మాట్లాడితే రక్షణ ఉన్నది. అట్లా అని మన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుదామా? కొందరు రాజకీయ వాదులుమరొకరిని చులకనగా మాట్లాడటం గొప్ప అనుకుంటారు. ఇది తప్పు. రాజకీయ వాదులు ఎంతో విమర్శ ఎదుర్కోవలసి వస్తుంది. పైగా అలజడి, ఆందోళన, సత్యాగ్రహము, దురాగ్రహము—ఇవన్నీరాజకీయ వాదులకే తటస్థిస్తున్నాయి. అనలు ఒకరిని ఒకరు చులకనగా చూడరాదు. ఎంత గొప్ప వాడైనా అణుకువగా ఉన్నప్పుడే ఆయన హుందా తనము తెలుస్తుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

ఆ తరువాత ముఖ్యమంత్రి తమ ప్రసంగములో చర్చలో సభ్యులు చెప్పిన పాంశాలు కూర్చి ప్రస్తావించి వంట దెబ్బతిన్న ప్రాంతాలలో కిస్తు రాహితి ఉదారముగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ల కాండ్ఫరెన్సు ఈ సందర్భముగా అవసరమైన నిర్ణయాలు ఆర్థిక స్థితిని పరిశీలించి చేస్తుంటామని అన్నారు. అభ్యంతరము లేని ప్రభుత్వ భూములను సాగుచేస్తున్న పేదవారికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వము సమ్మతముగా ఉన్నదనీ, అందువల్ల ప్రతిపక్షము వారు సత్యాగ్రహము విరమించి పేదవారికి పట్టాలు లభించేట్లు చూడడానికి ప్రభుత్వముతో, సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు ఇంకా సత్యాగ్రహము చేస్తామంటే వారు ప్రజా సమస్యల పరిష్కారము కోసము గాక ఇతర కారణాలు దృష్టిలో పెట్టుకుంటున్నారని చెప్పవలసి వస్తుంది.. 'బంజరు భూములు కావివ్వండి అదనపు శిస్తు చట్టము అమలులో ఉత్పన్నమైన సమస్యల పరిష్కారముగానివ్వండి ప్రభుత్వపు న్యాయముగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రిగా నేను హామీ ఇస్తున్నప్పటికి ఇంకా ఈసత్యాగ్రహము ఎందుకు? అందువల్ల ఇప్పటికైనా సత్యాగ్రహము విరమించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కుటుంబనియంత్రణపథకాలు పైతరగతుల వారికే పరిమితమై ఉన్నవేది నిజమేనని, వీటిని గ్రామీణప్రాంతాలకు విస్తరింప జేయవలసిన ఆవశ్యకత ఉన్నదనీ ముఖ్యమంత్రి అంగీకరించారు. ప్రభుత్వ నిబంధి మండలులు ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వములుఆమోదిస్తూనే ఉన్నదనీ, ప్రభుత్వోద్యోగులకోర్కెల పట్ల తమకు సదా సానుభూతి వున్నదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అయితే మొత్తము పరిస్థితిదృష్ట్యా లోఉంచుకొని వ్యవహరించాలని ఆయన సలహా ఇచ్చారు.

ఆహారధాన్యాల ధరల పెరుగుదలను గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి వీటిని అదుపులో పెట్టడానికి ఎక్కువబాధ్యత కేంద్ర ప్రభుత్వముదేనని, అయితే రాష్ట్రప్రభుత్వము తమ బాధ్యతను విస్మరించడము లేదనీ అన్నారు. ఈ రోజే మన వ్యవసాయము మంత్రి కొంత మంది జిల్లాకలెక్టర్లతో చర్చలు జరిపారు. రైతుకు సరియైన ధర ఇస్తూనే వినియోగదార్లకునక్రమధరలకుధరకులుఅందేట్లుచూడటమే ప్రభుత్వ లక్ష్యము. దీనికి మధ్య వున్న దళారీల లాభాపేక్ష విపరీతముగా ఉండకుండా చూడవలసి ఉంది. ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోబడుతున్నాయి. ముతక బియ్యం ధర ఎక్కడగూడా కిలో 65 పయాసెలకు మించకూడదని నిర్ణయించాము. రాజధానిలో తక్కువరకముబియ్యంచౌకడిపోలద్వారా 49 నయాపైసలకు లభించేట్లు చేస్తున్నాము. ఇప్పుడు రాజధానిలో వంద చౌక ధర దుకాణాలు ఉన్నాయి. మరొక 120 చిల్లరదుకాణాలలో బియ్యం అమ్మకానికి ఏర్పాటుచేశాము. అవసరమైతే ఈ సంఖ్యను ఇంకా పెంచుతాము. అట్లాగే జిల్లాల్లో ఇప్పుడు 850 చౌక దుకాణాలు పనిచేస్తున్నాయి. వీటిద్వారా బియ్యం కిలో 58 నుండి 60 పయాసెలకు అభించేట్టు చర్యలు తీసుకున్నాము" అని ముఖ్యమంత్రి వివరించారు.

తమ ప్రసంగాన్ని ముగిస్తూ దేశంలో ఇతర రాష్ట్రాలలో ఇటీవల చెలరేగిన మత కల్లోలాల విషయం ప్రస్తావించి ఆంధ్రప్రదేశ్‌లో ఎల్లాంటి ఉద్రిక్తతా లేకుండా ప్రశాంతముగా ఉన్నందుకు తమ హర్షాన్ని వెల్లడించారు. అయినా ప్రభుత్వము ఒక కంట కనిపెడుతూనే ఉంటుందనీ, మతశక్తులు విజృంభించకుండా తగు చర్యలు అవసరమైనప్పుడు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి ప్రసంగానంతరము అధ్యక్ష స్థానములో ఉన్న ఉపాధ్యక్షులు డాక్టరు జి.ఎస్. రాజు సభను నిరవధికంగా వాయిదావేశారు.

భూకంప బాధితులకు పునరావాసం

అధ్యక్షుడు జాన్సన్ హామీ

జాన్సన్‌సిటీ (టెక్సాస్), మార్చి 28 : అలాస్కా భూకంపబాధితులకు పునరావాసం కల్పించడంలో అమెరికా ప్రభుత్వముయొక్క పూర్తి సహాయముంటుందని అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ హామీ యిచ్చారు. అలాస్కా గొప్ప విపత్తుకు గురయిన ప్రాంతమని ఆయన ప్రకటించారు.

"ఈ భూకంపంవల్లతిన్న దెబ్బను అధిగమించడానికి అలాస్కా ప్రజలంతాను, అమెరికనులు కలసిమెలసి కృషి చేస్తారు" అని శ్రీ జాన్సన్ ప్రకటించారు.

డా॥ రాధాకృష్ణన్ విచారము

న్యూఢిల్లీ, మార్చి 29: అలాస్కాలో మొన్నరాత్రి సంభవించిన భూకంపం సంభవించినందుకు భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ తమ విచారాన్ని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్‌కు పంపిన సందేశంలో రాష్ట్రపతి యిలా వ్రాశారు: "అలాస్కాలో తీవ్ర భూకంపం సంభవించి భారీ ఎత్తున ప్రాణనష్టము, ఆస్తి నష్టము సంభవించినదని విని చాలా ఖేదపడ్డాను. భూకంప బాధితులందరికి నా ప్రగాఢ సానుభూతిని దయతో తెలియ జేయండి."

భూకంపంలో మృతులు

అధికార జాబితా

అంకరేజ్ (అలాస్కా), మార్చి 28 : అలాస్కా భూకంపం ఫలితంగా చనిపోయినవారి సంఖ్యావివరాలు క్రిందివిధంగా అధికారికత్యా ప్రకటించబడినది.

1. అంకరేజ్—చనిపోయినవారు ముగ్గురు. గాయపడినవారు—18 మంది. 2. ఇల్డెజ్—చనిపోయినవారు 3 గురు, గల్లంతైనవారు 26 మంది. 3. సెవార్డ్ — చనిపోయినవారు నలుగురు, గల్లంతైనవారు 20 మంది, 4. కాజ్‌ఫోర్డ—ఒక కొమ్మగార్డు మునిగిపోయాడు. 5. శ్రె-పెంట్‌నగరం—10 మంది ఉప్పెనలో మునిగిపోయారు. 6. డిపోవే, ఐయాకెగాన్—ఒకబిడ్డ మునిగిపోయింది. ఉప్పెనలో ముగ్గురు కొట్టుకపోయి సముద్రం పాలైనట్టు భావించబడుతున్నది.

ఒక్క అలాస్కాలోనే సంభవించిన నష్టము దీనిని 2 కోట్ల డాలర్లు వుంటుంది.

జోర్డాన్‌రాజు శ్రీ హుస్సేన్‌ను కువైట్ అధిపతి షేక్ అబ్దుల్లాను అభ్యాయంగా విందుకు ఆహ్వానించినప్పుడు తీసినఫొటో ఇది. శ్రీ హుస్సేన్ మూడురోజుల పర్యటనకుగాను మార్చి 16న కువైట్‌కు వచ్చారు. (యు.పి.ఐ.)

ప్రాచ్యసంస్కృతి పరిపుష్టికి భారత్ - ఇరాక్ సహకారం

ఆరిఫ్ సూచన: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'డాక్టర్ ఆఫ్ లాస్' గౌరవపట్టా ప్రదానం

హైదరాబాదు, మార్చి 29: మానవాసీకానికి ప్రాచ్య దేశాభినివేశాలను ప్రతిబింబింపచేసే విస్తారమైన,విభిన్నమైన సంస్కృతిని అందచేయటానికి తమ ఉభయ దేశాలమధ్య సన్నిహిత సహకారం అవసరమని ఇరాక్ అధ్యక్షుడు శ్రీ ఆరిఫ్ నేడిక్కడఅభిప్రాయపడ్డారు.

నేటి ఉదయం ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవంలో ప్రసంగించారు. ఆయనకు 'డాక్టర్ ఆఫ్ లాస్' గౌరవపట్టప్రదానం చేయబడింది.

ఉభయదేశాల మధ్య యుగ యుగాలుగా పెనవేసుకుని ఉన్న సంబంధాలను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ ఆరిఫ్ ఆ ఆరబ్బీయులు భారతదేశంనుండి అగోళశాస్త్రం, గణిత, వైద్యశాస్త్రాలకు సంబంధించిన పాలా విషయాలను నేర్చుకున్నారని చెప్పారు.

ప్రారంభంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి శ్రీ ఆరిఫ్‌కు జోహార్లు అర్పించారు.

విశ్వవిద్యాలయానికి వెళ్ళబోయేముందు శ్రీ ఆరిఫ్ మక్కా మసీదును, చార్మినార్‌ను సందర్శించారు.

శ్రీ ఆరిఫ్ నేటి మధ్యాహ్నం అగ్రామండి హైదరాబాదుకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు ఆచారపూర్వకంగా స్వాగతం యివ్వబడింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ ఎస్. ఎం. శ్రీనగేష్, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మంత్రివర్గం సభ్యులు, అనేకమంది అధికారులు, ఆనధికారులు ఆయనకు స్వాగతమిచ్చారు.

శ్రీ ఆరిఫ్ వెంట విదేశవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, ఇరాక్‌లోని భారత రాయబారి శ్రీ సదత్ అలీఖాన్ వచ్చారు.

10 వేలు విరాళం

ఇరాక్ అధ్యక్షుడు నేడు న్యూఢిల్లీలో పేదలకు అన్నదానం చేయటానికి రు 10,000 లను విరాళాన్ని ప్రకటించారు. ఆయన భారత ప్రాంతాలలో నాలుగురోజులు పర్యటిస్తారు.

రాష్ట్రపతికి సందేశం

న్యూఢిల్లీనుండి బయలుదేరి వెడుతూ శ్రీ ఆరిఫ్ రాష్ట్రపతికి ఒక సందేశాన్ని పంపారు. అందులో ఆయన ఇలా వ్రాశారు: "మీరు, మీ ప్రభుత్వసభ్యులు, భారత ప్రజలు మాయందు చూపిన ఔదార్యానికి, ఘన స్వాగతానికి నా తరఫున, నా బృందం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మన ఉభయ దేశాల ప్రజలమధ్య కల సంప్రదాయాలు, చారిత్రిక సంబంధాలను చూసి గర్విస్తున్నాం. ఇవి మన ఉభయదేశాలమధ్య ఉన్న విశ్వాసత, అవగాహనలను గట్టి పునాదిపై నిలబెట్టాయి. ఇది ఉభయులు మన ప్రజల అభ్యుదయానికి, సౌభాగ్యానికి, అన్ని రాజ్యాల మధ్య శాంతిని పెంపొందింపచేయటానికి పరస్పరం సహకరించటానికి దారి తీసింది."

ప్రపంచ ఉద్రిక్తతలవల్ల కలిగేముప్పు

ఆరిఫ్ ఉద్ఘాటన: ఢిల్లీలో పౌరసన్మానం

న్యూఢిల్లీ, మార్చి 27 : తమ పర్యటనతో ఉభయదేశాలవారు, పరస్పరం ఒకరినొకరు గతంలోకన్నా బాగా అర్థం చేసుకోగలరని ఇరాక్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ సలాం మహమ్మద్ ఆరిఫ్ నేడిక్కడ వెల్లడి చేశారు.

చరిత్ర ప్రసిద్ధమైన ఎర్రకోటవద్ద ఆయనకు పౌరసన్మానం జరుపబడింది. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఉభయ ప్రభుత్వాలు శాంతియుత సహజీవనం, నిరాయుధీకరణ, తటస్థ విదానం, ప్రపంచ శాంతి, విశ్వమానవ కల్యాణాన్ని కాంక్షించే ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయని చెప్పారు.

ప్రస్తుతం ప్రపంచంలో అస్థిరత, అల్లకల్లోలం కానవస్తున్నదని, ఇది అంతర్జాతీయ వాతావరణాన్ని మాత్రమే కాకుండా మన దేశ్యమనోరాలను, మన ప్రజల భవిష్యత్తును కలుషితం చేస్తుందని శ్రీ ఆరిఫ్ అన్నారు.

దౌత్య వర్గాల సభ్యులు, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, పార్లమెంటు సభ్యులు ముప్పగురు వారు హాజరైనారు.

ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ తమ సన్మానపత్రంలో భారత ప్రజల శుభాకాంక్షలను ఇరాక్ ప్రజలకు అందచేయ వలసిందిగా అధ్యక్షుని కోరారు.

ప్రారంభంలో అధ్యక్షుడు కొన్ని అభివృద్ధి ప్రాజెక్టులను సందర్శించారు. నేషనల్ ఫిజికల్ లేబరేటరీని, భారత వ్యవసాయ పరిశోధన సంస్థను సందర్శించారు. ఆయన జమ్మామసీదును కూడా సందర్శించి అక్కడ సుమారు 5000 మంది ముస్లిమ్‌లతో చేరి ప్రార్థనలు జరిపారు.

దర్గా హజరత్ ఖ్వాజా నిజాముద్దీన్ జాలియావద్ద శ్రీ ఆరిఫ్‌కు స్వాగతనత్కారాలు జరుపబడ్డాయి. దర్గా ప్రధాన మత గురువు ఖ్వాజా పీర్‌జమీన్ నిజామీ ఆయనకు ఆ మసీదు తాలూకు పవిత్రమైన కానుకను బహూకరించారు.

కదిరిలో 31 మంది అరెస్టు

కదిరి, మార్చి 29 : ఇక్కడ నిన్న ఒక సభలోతో సహా 22 మందిని, మొన్న ఒక సంఘటనలో సహా 9 మందిని భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

వ్యవసాయరంగంలో అధికోత్పత్తి

శాస్త్రజ్ఞులకు ఆహారవ్యవసాయమంత్రివిజ్ఞప్తి

లూధియానా, మార్చి 29: వ్యవసాయ రంగంలో తక్కువ ఉత్పత్తి జరుగుతున్న కారణాలను శ్రద్ధగాపరిశీలించి తగు పరిష్కారం చూపవలసిందిగా శాస్త్రవేత్తలను, సాంకేతికులను ఉద్దేశించి కేంద్ర ఆహార - వ్యవసాయ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడొక విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయోత్పత్తిలో త్వరితగతి పెరుగుదల నేటి అవసరంగాని ఎన్నికకాదని, మాచించారు

పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రథమ స్నాతకోత్సవ ప్రసంగం గావిస్తూ సర్దార్ స్వరణ్‌సింగ్ ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ప్రధానసమస్య మన సంప్రదాయసిద్ధమయిన వ్యవసాయపద్ధతులను ఆధునికశాస్త్రవిజ్ఞాన, సాంకేతిక, సాధనాల సహాయంతో లాభదాయకంగా మార్చివేయడమేనని స్పష్టంచేశారు ఇంకా ఇలా అన్నారు:

'వ్యవసాయం యంత్రసహాయంతో సాగాలి. ఎద్దులతో దున్నే పాతకాలపు అలవాట్లనుంచి రైతుకు తప్పించాలి. చిన్నట్రాక్టర్లు ప్రవేశపెట్టాలి. పంజాబ్‌లో బాగా అభివృద్ధి కనుపిస్తున్నది. ఇక పెద్దఎత్తున యంత్రాలను వాడకం చేయాలి."

"శాస్త్రసాంకేతిక విజ్ఞానాలను వ్యవసాయదారులకు బాగా తెలిసేట్టు బోధించడం ద్వారా వ్యవసాయంలో విప్లవానికి దారి చూపగలం చాలామంది వ్యవసాయదారులు నూతనభావాలను మన్నించగలరని, సద్ధతులను అనుసరించి సిద్ధవడుతారని నా నమ్మకం. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుదల పాలీవా 4 శాతమే. ఇది జనాభా పెరుగుదలరేట్లుకన్నా చాలా తక్కువే అయినా ఇంకా వెనుకబడివున్నది. దీని పలితంగా మన దేశం ఆహారధాన్యాలను దిగుమతిచేసుకుని విదేశీ ద్రవ్యాన్ని పోగొట్టుకోవాల్సివస్తున్నది. ఈ విశ్వవిద్యాలయంలో శిక్షణపొందిన విద్యార్థులు ఉత్సాహంతో. అనక్తితో, నేటి సవాలును ఎదుర్కొగలరని ఆశిస్తాను."

పి. టి. శాఖ లక్ష్యాలు

న్యూఢిల్లీ, మార్చి 25 : తృతీయ ప్రణాళిక క్రింద చేసుకున్న లక్ష్యాల నన్నిటినీ తంతి, తపాలా శాఖ సాధించగల మనుకుంటున్నదని, కొన్ని రంగాలలో లక్ష్యాలను అధిగమించటం కూడా జరగ వచ్చునని రవాణా, తపాలా శాఖల ఉపమంత్రి శ్రీ బి. భగవతి నేడు లోక్ సభలో వెల్లడి చేశారు.

తంతి, తపాలా శాఖ పద్దులపై చర్చ జరుగుతున్నప్పుడు ఆయన జోక్యం కల్గించుకుంటూ తృతీయ ప్రణాళికాంతానికి దేశంలో సుమారు 1 లక్ష పోస్టాఫీసులు ఉంటాయని చెప్పారు. ఇష్టంతో పడపాల్సి వచ్చినా పరే ప్రభుత్వం కొండ ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాలలో పోస్టాఫీసులను ఏర్పాటు చేస్తున్నదని ఆయన తెల్పారు.

క్రాసుబారు రకం టెలిఫోను స్విచింగ్ పరికరాన్ని కొనటానికి, దానిని దేశంలో తయారు చేయటానికి, బెల్జియంలో ఒక టెలిఫోను కంపెనితో ఒప్పందం చేసుకోవాలనుకుంటున్నట్టు ఆయన వెల్లడి చేశారు.

దేశంలోని ప్రధాన పట్టణాల మధ్య చరదాదారు టెలిఫోను 'డయల్' చేసుకునే పద్ధతిని ప్రవేశపెట్టటానికి చర్యలు తీసుకొన బడుతున్నాయని ఆయన చెప్పారు.

ఈఏడు అత్యధికంగా బియ్యం పంట

కేంద్ర మంత్రి థామస్ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 28 : 1963 64 లో 3 కోట్ల 60 లక్షల టన్నుల బియ్యం పండుతాయనీ ఇంత పంట ఇంతకు మునుపు ఎన్నడూ వుండలేదనీ, నేడు లోక్ సభలో ఆహార వ్యవసాయ శాఖ బడ్జెట్ పద్దులపై జరిగిన సునిశితమైనచర్చ సందర్భంలో, ఆ హారశాఖ సహాయమంత్రి శ్రీ ఎం ఎం. థామస్ ప్రకటించారు.

ఈ ఏడు 1 కోటి 10 లక్షల టన్నుల గోధుమలు పండుతాయని శ్రీ థామస్ అంచనా వేశారు.

వ్యవసాయశాఖ సహాయమంత్రి డా॥ రామ్ సుభాగ్‌సింగ్‌కూడా చర్చలో జోక్యం కల్పించుకుని, తిండిగింజల ధరలను, ఉత్పత్తిఖర్చుల ప్రాతిపదికపై నిర్ణయించటం జరుగుతుందని సభవారికి హామీ ఇచ్చారు.

రైతులకు న్యాయం సమకూర్చటం ప్రభుత్వ విధానమని ఆయన ఉద్ఘాటించారు.

రాజస్థాన్‌లోని క్షామ పీడిత ప్రాంతాల విషయం ప్రస్తావించి, ఆ ప్రాంతాలలో 250 గొట్టపుబావుల నిర్మాణానికి సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు.

నేటి చర్చలో ప్రభుత్వ ఆహార విధానాన్ని మాజీ వ్యవసాయ మంత్రి డా॥ పి. ఎస్. దేశముఖ్, శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు) శ్రీ బ్రిజ్‌రాజ్ సింగ్ (జనసంఘం) తీవ్రంగా విమర్శించారు. చర్చ ఇంకా పూర్తి కాలేదు.

డా. దేశముఖ్ మాట్లాడుతూ తాము వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు మొత్తం ఆహారోత్పత్తి 8 కోట్ల టన్నులకు పెరిగిందనీ, ఆ తరువాత పరిస్థితి అంతకంటే అభివృద్ధి చెందలేదనీ చెప్పారు.

తిండిగింజల వ్యాపారానికి ప్రభుత్వం పూనుకోరాదనీ, వహకారసంస్థలే అందుకు తగినవనీ ఆయన అన్నారు.

శ్రీమతి రేణుచక్రవర్తి ఇందుకు విరుద్ధమైన సూచన చేశారు. ప్రభుత్వం ఆహార ధాన్యాల వ్యాపారానికిపూనుకోవలసిన సమయం వచ్చిందని ఆమె చెప్పారు.

రైతుకు గిట్టుబాటైన ధరల అభివృద్ధికోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు నొక్కి చెప్పారు.

స్నేహ నిలయమైన నూతన ప్రపంచం

భారత్, ఇరాక్ నాయకుల ఆకాంక్ష

న్యూఢిల్లీ, మార్చి 26 : పర్యదేశాలు పరస్పరం మైత్రితో మెలిగే, హింసకు తావులేని ప్రపంచాన్ని సృష్టించవలసిన అగత్యాన్ని గూర్చి నేడు భారత్, ఇరాక్ నాయకులు నొక్కి వక్కాణించారు.

ప్రజలు, దేశాలు పరస్పరం చేరువకు రావలసిన అవసరాన్నిగూర్చి ఇరాక్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ సలాం మహమ్మద్ ఆరిఫ్ వివరించారు.

శ్రీ ఆరిఫ్ గౌరవార్థం విందు జరుపబడిన సందర్భంలో ఆయనను అభ్యర్థిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రపంచం ఇంకా శైశవదశలోనే ఉన్నదనీ, ఇంకా పెరిగి పెద్దదికాలేదని అన్నారు. మనలో పెరుగుదల వచ్చినప్పుడు మానవులను మానవులుగా గుర్తించి నడుచుకునేట్లు చూడాలని ఆయన పేర్కొన్నారు.

ఉభయుల లక్ష్యాలు సాధ్యపరికమైనవనీ, వాణిజ్య పరమైనవనీ, శాంతిని పెంపొందించాలి, మానవికాశానికి సేవచేయాలనే ఆకాంక్ష అని ఇరాక్ అధ్యక్షుడు అన్నారు. ఉభయదేశాలు మరింత చేరువకు రావటంతో ఈ లక్ష్యాల యొక్క పునాదులు గట్టిపడతాయని ఆయన అన్నారు.

రాష్ట్రపతి "మీ సహకారం, ఇతరుల సహకారంతో మా తన ప్రపంచాన్ని సృష్టించగలం. అందుకే మేము కృషి చేస్తున్నాం" అని అన్నారు.

కొదంసేపు పని చేస్తేనే అలసిపోతున్నావా ?

బోర్న్ - విటా త్రాగండి

బలము మరియు శక్తికోసం క్యాడ్‌బరీస్ బోర్న్-విటా

తయారు చేయువారు:
Cadbury's



దిగుమతియైన ట్రక్ టైర్లు
కొద్ది స్టాకు మాత్రమే వున్నది

టైర్లు పరిమాణము	ఒక సెట్టు టైర్లు, ట్యూబ్, ఫ్లాప్ డెలివరీ ధర
825 x 20 x 10	రు. 348—00
825 x 20 x 10	రు. 380—00
900 x 20 x 12	రు. 450—00

సరఫరాదారులు:—
KHEMKA & CO. (Agencies) Private Limited
Indian Chamber Building, Esplanade, Madras - 1.
ఫోన్: 21371 తంతి: EXPORTIRON

PHONE: 22740
GRAMS: "PURGATIVE" BOMBAY-2

పర్గో-లాక్స్
తీవ్రమైన మలబద్ధకానికి మాత్రలు

DAWN & COMPANY (PRIVATE) LTD.
19, JOSHI WADI, KALBADEVI RD. BOMBAY-2

కృష్ణా మిఠాయి



మిఠాయిలు ఇచ్చి పిల్లలను సంతోషపెట్టండి

పరిశుభ్రమైన ఆయిల్ గానుగ ఆడిన శుద్ధరతి పదార్థములను ఆరోగ్యసూత్రాల ననుసరించి తయారుచేయబడిన కృష్ణా మిఠాయిలు.

పిల్లలు గంతేస్తారు!
పెద్దలు ఆదరిస్తారు!!

KCP

ఉత్పత్తిదారులు:
ది కె. సి. పి. లిమిటెడ్
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

పంటినొప్పినుంచి రూఢియైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని పొడర యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ కలిగిస్తుంది.

- అనాసిన్‌లో, శీఘ్రంగా నొప్పిని పోగొట్టే అధిక నొప్పినివారక పొడరం గలదు.
- అనాసిన్, జ్వరమును తగ్గించును.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన పరమాల విగుపును పశపరిచును.
- అనాసిన్, తటుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే పీరపమును తొంగించును.

Registered Uses: GEOFFREY MANNERS & CO. LTD. 3 బిళ్లలు 13 న.పై. మాత్రమే

అనాసిన్
చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ అధికచైత్ర శు॥ తదియ 1964 సం॥ మార్చి 31 మంగళవారం మం॥ తదియ వ. 12-15; విశాఖ (పూర్తి): వర్జ్యం వ. 12-2 ల 1-49 కు.

బు॥ చవితి ఏప్రిల్ 1 బుధవారం బు॥ చవితి వ. 2-30; విశాఖ వ. 8-30; వర్జ్యం వ. 1-0 ల 2-48 కు.

ఆంధ్రపత్రిక

ఉరులేయవి యొనరించిన
నరవర యధ్రువియమ తన మవంబునకుం దా
నొరులకు నవి పేయకునికి
నరయుటను పరమధర్మవభముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ అధికచైత్ర శు॥ తదియ మంగళవారం

ఇరాక్ అధ్యక్షుని రాక

భారతదేశం పశ్చిమాసియాతో స్నేహసంబంధాలను దృఢతరం చేసుకుని, చైనా పాకిస్తాన్‌లతో తా నెదుర్కొంటున్న ఇబ్బందుల విషయంలో ఆ ప్రాంతం దేశాల మద్దతును సాధించుకోవలసి ఉన్న సమయంలో ఇరాక్ అధ్యక్షుడు అబ్దుల్ సలాం మహమ్మద్ ఆరిఫ్ మనదేశానికి రావడం విశేషం. ఇరాక్ పశ్చిమాసియాలో చాలా ప్రధానమైన దేశం. ఆ దేశంతో భారత్ సంబంధాలు అత్యంత ప్రాచీనమైనవి; అంతేగాక అనాదిగా ఈ రెండు దేశాల మధ్య స్నేహం, సద్భావం తప్ప ఎటువంటి స్పర్థలూ లేవు. కాగా ఇవాళ ఇరాక్ ప్రతినిధిగా శ్రీ ఆరిఫ్ మనదేశానికి వచ్చారంటే ఒక చిరకాల స్నేహితుడు వచ్చాడని మనం సంతోషించడంలో ఆశ్చర్యం లేదు.

శ్రీ ఆరిఫ్‌కూడా మనదేశంతో వెనుకటి నుంచీ వస్తున్న స్నేహసద్భావాలను పెంపొందించుకోవాలని, మనదేశంలో సాగుతున్న ఆర్థికాభివృద్ధి కృషిని ప్రత్యక్షంగా చూచి మన అనుభవంనుండి కొంత తెలుసుకోవాలని వచ్చారు. శ్రీ ఆరిఫ్ యువకుడే అయినా సైనికంగా, రాజకీయంగా దక్షుడనిపించుకున్న వ్యక్తి. 1958 లో ఫైజల్ రాజరికానికి ఉద్వాసన చెప్పి, కాశింను గద్దె ఎక్కించడంలోనూ, ఆ తరువాత నిరుడు ఫిబ్రవరిలో ప్రజాకంటకమైన కాశిం పరిపాలనను తుదముట్టించడంలోనూ ఆరిఫ్ నిర్వహించిన ప్రధాన భూమిక, క్రితం నవంబర్ తిరుగుబాటులో ఒక్క రక్తపుబొట్టు అయినా చిందకుండా బాత్స్ పార్టీ పరిపాలనను త్రోసిరాజని అధికారం చేపట్టడంలో ఆయనప్రదర్శించిన చాకచక్యం జగద్విదితం. ఆరిఫ్‌వల్ల ఇరాక్ సైనిక, రాజకీయ పరిస్థితులలో కొంత ప్రశాంతి ఏర్పడింది; ఇరుగుపొరుగు రాజ్యాలతో సంబంధాలు మెరుగయ్యాయి; ముఖ్యంగా కువైట్‌తో సమాధానం కుదిరి స్నేహం ఏర్పడింది. అంతకన్నా విశేషంగా, కుర్దిష్ తిరుగుబాటుదార్లతో పరిష్కారం సాధ్యమై ఇరాక్ ప్రభుత్వానికి పెద్ద బెడద తీరిపోయింది. వీటన్నింటిని బట్టి విశేషించి పశ్చిమాసియాలో ఇరాక్‌కు పూర్వం ఉన్న గౌరవ ప్రాభవాలను పునరుద్ధరించడాన్ని బట్టి ఆరిఫ్ ఎంతటి సమర్థుడో ఊహించవచ్చు. ఇటువంటి వ్యక్తితో భారతదేశం సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం ఎంతటి అవసరమో వేరే చెప్పనక్కరలేదు.

ఆరిఫ్ ఇక్కడికి వచ్చేముందు పాకిస్తాన్ సందర్శించారు. అక్కడ అడుగడుగునా పాకిస్తాన్ పాలకులు కాశ్మీర్ వివాదాన్ని ప్రస్తావించి భారతదేశం అక్రమంగా ప్రవర్తిస్తోందని నూరిపోశారు భారతదేశంలో ముస్లింలను హింసిస్తున్నారని, దేశం నుండి తరిమివేస్తున్నారని చిత్రించారు. అక్రమంగా ప్రవేశించినందుకు అస్సాంనుండి తరిమివేయబడిన ముస్లింలనే శరణార్థులుగా ఆరిఫ్‌కు చూపెట్టారు. వీటన్నింటివల్ల భారతదేశాన్ని గురించి ఆరిఫ్‌కు ఒక దురభిప్రాయం ఏర్పడి ఉండవచ్చు. కాశ్మీర్ వివాదాన్ని సమితి తీర్మానాల ప్రకారం తేల్చుకోవాలంటూ ఆయూబ్‌తో కలసి సమష్టి ప్రకటన చేయడంలో, పాకిస్తాన్ మోసపు ప్రచారం ఒత్తిడి ఆరిఫ్‌పై కొంత పని చేసినట్లుగా కూడా కనిపిస్తోంది.

కాశ్మీర్ వివాదంలోని యదార్థాలను, 15 ఏళ్లనాటి సమితి తీర్మానాలను ఇప్పుడమలు జరపడంలో రాగల చిక్కులను సాకల్యంగా వివరించి ఆరిఫ్‌చే మనవాదంలో గల ఔచిత్యాన్ని అంగీకరింపచేయడానికి గట్టి ప్రయత్నం జరగాలి. ఈ విషయంలో లాల్ బహదూర్ శాస్త్రి, చాగ్లా ఆరిఫ్‌ను కలుసుకుని ప్రత్యేకించి కాశ్మీర్ సమస్యపై సుదీర్ఘ చర్చలు జరపడం ముదావహం. భారతీయ ముస్లింలపై చిత్రహింసలంటూ పాకిస్తాన్ చేస్తున్న తప్పుడు ప్రచారం గురించి ఆరిఫ్‌కు మనం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉండదు. పాకిస్తాన్ తరువాత ఏ ముస్లిం దేశంలోకూడా లేనంత ముస్లిం జనాభా ఇక్కడ ఉన్నదని, మతప్రసక్తి లేని లౌకిక రాజ్యాంగం క్రింద, తతిమ్మా అందరివలెనే ముస్లింలు సమాన హక్కులు అవకాశాలు కలిగి ఉన్నారని; అతిసామాన్యఉద్యోగం మొదలు అత్యున్నత పదవి వరకూ అన్నిముస్లింలకు అందుబాటులోఉన్నవని ఆయనప్రత్యక్షంగా చూచి తెలుసుకోగలరు; ఇదివరలో సౌదీ అరేబియా, జోర్డాన్ మొదలైన పశ్చిమాసియా రాజ్యాల అధిపతులెందరో, ముస్లింల పట్ల భారత ప్రభుత్వ వైఖరి గురించి కొన్ని అపోహలతో భారతదేశం వచ్చారు. కాని యదార్థపరిస్థితి ఏమిటో చూచిన తరువాత, భారతదేశాన్ని భారత ప్రజలను బహిరంగంగా మెచ్చుకోకతప్పలేదు. కాగా ఆరిఫ్‌లో కూడా ఏదైనా అపోహ ఏర్పడి ఉంటే, ఇక్కడి పరిస్థితి చూచిన తర్వాత అది తొలగిపోతుందనడంలో సందేహంలేదు. అయితే ఈసందర్భంలో తూర్పుపాకిస్తాన్ అల్పసంఖ్యాకులవల్ల పాకిస్తాన్ అనుసరిస్తున్న రాక్షస విధానాన్ని గురించి ఆరిఫ్ తెలుసుకోగల అవకాశాన్ని మనం కల్పించడం కూడా అవసరం.

బరోడా బ్యాంకుచే సంచారబ్యాంకు ఏర్పాటు

బొంబాయి, మార్చి 29: గుజరాత్ ముఖ్య మంత్రి శ్రీ బల్వంత్‌రాయ్‌మెహతా ఈ నెల 16 వ తేదీన ప్రధమంగా రాష్ట్రంలో రెండు సంచార బ్యాంకులకు ప్రారంభోత్సవము జరిపారు. పటాన్ నడియాడ్‌లోని మారుమూల గ్రామాలలోని కాతాదార్లకు సౌకర్యము కల్పించే నిమిత్తము బ్యాంక్ ఆఫ్ బరోడా ఈ బ్యాంకులను ప్రారంభించారు.

మామూలు బ్యాంకింగ్ వ్యాపారమునకు కావలసిన ఏర్పాట్లు దీనిలో చేశారు. పట్టణాలకు దూరంగా ఉండే గ్రామాలకు ఇవి ఎంతో ఉపయోగకరమగా ఉండగలవని భావింప బడుతున్నది.

సైనిక పదాలు; వాటి అర్థాలు

మేజర్ సి. ఎల్. ప్రౌడ్‌ఫుట్

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో సైనిక కార్యకలాపాల సందర్భంలో అనేక పదాలు ఉపయోగింపబడుతున్నవి. ఈ పదాలు భారత లంభారత సైన్యానికి మాత్రమే ప్రత్యేకించినవి కావు. ఇవి ప్రపంచమంతటా వాడబడుతున్న మామూలు సైనిక పదజాలంలోలోనివే. వివిధ సైన్యాల బలం వేర్వేరుగా ఉన్నప్పటికీ, చాలా వరకు సైన్యాలన్నీ ప్రపంచమంతటా, ముఖ్యంగా కామన్వెల్త్ రాజ్యాలలో ఒకే మాదిరిగా ఉంటాయి. అతి తరచుగా వాడుక చేయబడే కొన్ని సైనిక పదాలు ఈ దిగువన వివరింపబడినాయి :—

ఆర్మీ :— యుద్ధరంగంలో పోరాడే, అన్నిటికన్నా పెద్దదైన సైనిక సమూహం. ఒక సీనియర్ జనరల్ దీనిని నడిపిస్తారు. ఒక దేశానికి అనేక వేల్ల ఆర్మీలు ఉండవచ్చును.

కోర్ :— లెఫ్టినెంట్ జనరల్ అధిపత్యంలో పనిచేస్తుంది. సాధారణంగా మూడు కోరును చేర్చితే ఒక ఆర్మీ అవుతుంది.

డివిజను :— మేజర్ జనరల్ దీనికి పెద్ద. సాధారణంగా మూడు డివిజన్లు కలిస్తే ఒక కోర్ అవుతుంది. దీని సంఖ్యాబలం 12 000 నుండి 20,000 వరకు ఉంటుంది

బ్రిగేడ్ :— బ్రిగేడియర్ దీనికి అధిపతి. సాధారణంగా మూడు బ్రిగేడులు కలిస్తే ఒక డివిజను అవుతుంది. యుద్ధం చేసే సైనిక బృందాలలో ఇది అన్నిటికన్నా చిన్నది. దీని సంఖ్యాబలం 4000 నుండి 5000 వరకు ఉంటుంది.

బెటాలియన్:— లెఫ్టినెంట్ జనరల్ సారధ్యంలో నడిచే ఇన్‌ఫెంట్రీ తాలుకు ప్రాథమిక సమరదళం. ఇందులో సైన్యంలోని అన్ని హోదాలవారు 400 నుండి 800 వరకు ఉంటారు.

కంపెనీ :— బేటాలియన్‌లో నాలుగు నుండి ఆరువందల వరకు ఉంటుంది. దీనిని మేజర్ లేక కెప్టెన్ నిర్వహిస్తారు. దీని బలం 80 నుండి 120 వరకు ఉంటుంది. అదనపు సహాయ ఆయుధాలతో కంపెనీ స్వతంగా యుద్ధకార్యకలాపాలను నిర్వహించగలదు

ప్లాటూన్ :— కంపెనీలో మూడు నుండి నాలుగు వందల వరకు ఉంటుంది. జూనియర్ ఆఫీసరు దీనికి పెద్ద. ఇందులో 25 నుండి 35 వరకు సైనికులుంటారు.

సెక్షను :— ప్లాటూనులో మూడు నుండి నాలుగు వందల వరకు ఉండే భాగం. సీనియర్ నాన్—కమీషన్డ్ ఆఫీసరు (ఎన్.సి.వో) దీనికి పెద్ద. ఇందులో 8 నుండి 12 మంది వరకు ఉంటారు.

ఇన్‌ఫెంట్రీ :— అన్ని ఆర్మీల తాలూకు ప్రాథమిక యుద్ధ దళం. ఇది సాధారణంగా రెజిమెంట్లు లేక బేటాలియన్లుగా ఏర్పాటు చేయబడుతుంది. వారి ఆయుధాలు రైఫిల్, బాయొనెట్, చేతిబాంబు, నల్—మెషీన్ తుపాకి, మరతుపాకి, తేలిక మెర్టార్, టాంకు విధ్వంసక బజూకా.

ఆర్మర్డ్ :— దాడి జరిగినప్పుడు, ఆత్మరక్షణ జరుపుకునేప్పుడు ఇన్‌ఫెంట్రీకి సహాయపడే తుపాకీ దళం. ఈ తుపాకీ గుళ్ళు కొన్ని వేల గజాల దూరంనుండీ, 15 మైళ్ల దూరం వరకు వెళ్లగలవు. ఈ తుపాకులలో కొండ ప్రాంతాలలో ఉపయోగించేవి, కడనభూమిలో ఉపయోగించేవి, మధ్య రకం సైజువి ఉంటాయి. పరిశీలకుల ద్వారా ప్రత్యక్షంగా కాని, చిత్రపటాలు, కంపాస్ ఆధారంగా పరోక్షంగా కాని వీటిని ఏ దిశలోనికి కావాలంటే ఆ దిశలోనికి త్రిప్పవచ్చును. ఆర్టిలరీలో భారీ మెర్టారులు, టాంకు విధ్వంసక తుపాకులు, వామాన విధ్వంసక తుపాకులు, తీర ప్రాంతాల రక్షణ కుపయోగించే తుపాకులు కూడా ఉంటాయి.

ఆర్మర్ :— శత్రు ఆర్మర్‌తో తలపడేటి లేక ఇన్‌ఫెంట్రీకి సహాయపడే టాంకులు ఆర్మర్ అని పిలువబడుతాయి. 'టాంక్' లున్న శకటాలను టాంకులంటారు. చక్రాలున్న వాటిని ఆర్మర్ కారులంటారు. వీటన్నిటిలో ఒక పెద్ద తుపాకి, ఒక మరతుపాకి ఉంటాయి.

సిగ్నల్ :— యుద్ధంలో ఆదేశాలు జారీ చేయటానికి సైన్యాలు పూర్తిగా సమాచార సౌకర్యాలపై ఆధారపడి ఉంటాయి. ఈ పని సిగ్నల్ కార్ప్స్ యొక్క బాధ్యత' ఇది నిస్తంత్రీ టెలిఫోను సౌకర్యాలను ఏర్పాటు చేస్తుంది. లేఖలను చేరవేసే సర్వీసును నడుపుతుంది.

ఇంజనీర్లు :— ఆర్మీ విజయాన్ని సాధించ కీలకమైన వారు. వారు మైన్ ఫీల్డులను వేస్తారు. వంతెనలు, రైలుమార్గాలు, విమానాశ్రయాలు నిర్మిస్తారు. నీటి సరఫరా సౌకర్యాలు కల్గిస్తారు. ధ్వంసం చేసే పనులు చేస్తారు. సమాచార మార్గాలు పొడవకుండా చూస్తారు. లాజిస్టిక్స్:—సరఫరాలు, సమాచార కసౌకర్యాలసమన్వయ. చిట్టచివరకు యుద్ధాలన్నిటి పర్యవసాన్ని నిర్ణయించేది లాజిస్టిక్స్.

పికెట్ :— ఒక వరుస రక్షణ స్థావరాలను చేసుకుని ఒక పోస్టు. దీనిని కొద్దిమంది సైనికులు కాపాడతారు. సాధారణంగా యుద్ధ వ్యూహరచనలో ముఖ్యమైన స్థలంలో, తరచు కొండపైన ఇది ఏర్పాటు చేయబడుతుంది.

పెట్రోల్ :— శత్రువును గురించి సమాచారాన్ని సేకరించటానికి పంపబడే బృందాన్ని పెట్రోలు అంటారు. —ఇ. పి. యస్.]

పుష్టికర ఆహారం

శ్రీ సిద్రిక్ డే

గ్రామీణ ప్రజల జీవన ప్రమాణమును పెంచటానికి ఇంతవరకు చేసుకున్న పథకాలలో అత్యంత ప్రయోజనకరిగా ఉన్నది కేంద్రప్రభుత్వంయొక్క అఖిలభారత ప్రయోగ పుష్టికరఆహారకార్యక్రమం॥ కార్యక్రమంపట్ల గ్రామస్థులు ఆసక్తిని చూపిస్తే, అనతి కాలంలో అందరికీ తుల్యము పుష్టికరమైన ఆహారం లభిస్తుంది.

ఈ కార్యక్రమంలో చెప్పుకోవలసిన విశేషం ఒకటి ఉన్నది. గ్రామ సమాజాలపై ఇది కేంద్రీకరింపబడి ఉన్నది.

భారత కృషిక్ సమాజ్ అధ్యక్షుడుఇటీవల ఈ విధంగా వ్రాశారు : — "22కోట్ల మంది ప్రజలు కటిక దారిద్ర్యం అమధ విస్తున్నారు." ఎందుకంటే వారి ఆదాయం ఏటా దాదాపు రు. 500లు. మాత్రం." "మనిషి రోజుకు 30వ. పై. లకు మించకుండా తెచ్చుకుంటూ, భారత జనాభాలో 60శాతం మందికి పైగా ప్రాణాలు నిలబెట్టుకునేస్థాయి కన్నా హీనమైన స్థితిలో ఉన్నారంటే ఎవరైనా ఎలా కాదనగలరో నాకు అర్థం కావటం లేదు." అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం ఎక్కువ అవసరమైనది వీరికే. ఇది ముఖ్యంగా గ్రామాలలో ఎంతెంత ఖర్చుతో అమలు చేయబడుతుంద్ ఆ వివరాలు దిగువ యివ్వబడినాయి.

ప్రభుత్వ కృషి

డాలర్లలో

1. బ్లాకుస్థాయిలో ఖర్చు—14,000,000
2. శిక్షణా సంస్థల నిమిత్తం సాహిత్యం, విజయల్ విద్యకుపెట్టే ఖర్చు — 80,000
3. రాష్ట్రం, ప్రాంతీయ, బ్లాకుస్థాయిలో మున్నగువాటిలో అదనపుపిబ్బందికయ్యే ఖర్చు— 500,000
4. యునిసెఫ్ వస్త్రాలు స్టోరేజి, ఒక ప్రాంతం నుండి మరొక చోటికి రవాణా — 30,000

ఈ ఖర్చు మొత్తం 14,610,000డాలర్లు

ప్రాతినిధ్యసంస్థల కృషి

1. 182 శిక్షణా సంస్థలకు సహాయం — 808,350
2. 222 అభివృద్ధి బ్లాకులకు సహాయం — 6,105,000

వీటిలో 182 శిక్షణాసంస్థలకు అనుబంధంగా ఉంటాయి.

3. రాష్ట్రం, ప్రాంతీయ ఉత్పత్తి కేంద్రాలకు అనుబంధ సహాయం — 1,524,000
4. రవాణా, కిరాయి చెల్లింపు — 988,100
5. సమాచారం, విద్య, శిక్షణ, ఇతర ఖర్చులకు — 574,550

ఇది మొత్తం 10,000,000 డాలర్లు.

పై లెక్కలనుబట్టి ఈ కార్యక్రమానికి రమారమి 2½కోట్ల డాలర్లు ఖర్చవుతుంది. 3కోట్ల పైచిలుకు ప్రజలు ఈ కార్యక్రమం వల్ల ప్రయోజనాలను పొందుతారు. ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ పశ్చిమ బెంగాల్‌రాష్ట్రాలు, కేంద్రం ఈ కార్యక్రమానికి సుమారు 1½ కోట్ల డాలర్లను "వగేదు, ఇతరత్రా" సమకూరుస్తాయి. యునిసెఫ్‌కి సరకులు, వస్త్రాల రూపంలో సుమారు 1 కోటిడాలర్లను సహాయం చేస్తుంది. ఈ డబ్బులో చాలా భాగాన్ని ఆ వ్యవసాయ సంస్థయొక్క 'ఫ్రీడమ్ ఫ్రమ్ హంగర్' ఉద్యమం యిస్తున్నది. ఇది బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రజలు యిచ్చిన డబ్బు.

ఆహార, వ్యవసాయసంస్థ తాలూకు అంతర్జాతీయ టెక్నీషియన్ల బృందమొకటి కోళ్ళ పెంపకం, గృహపారిశ్రామికశాస్త్రం, పుష్టికర ఆహారం, హార్టికల్చర్, పశు సంరక్షణ, మత్స్య, వ్యవసాయ విద్య మున్నగు విషయాలపై సంపాలు యిస్తుంది. ఈ కార్యక్రమాన్ని చేపట్టటానికి, నిర్వహించటానికి బాధ్యులైన ప్రభుత్వ మంత్రిత్వ శాఖలతో వారు సన్నిహితంగా కలిసి పనిచేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డాక్టర్లు కూడా ఈ కార్యక్రమంలో పాలొంటారు.

కార్యక్రమ లక్ష్యం

గ్రామీణ ప్రజలు పుష్టికరం, ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న ఆహార వస్తువులను పండించి తినటానికి ప్రోత్సాహం యివ్వటం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. ప్రజలలో కనబడే అనేక అస్వస్థతలు, నీరసం, పెరుగుదల లేకపోవటం మున్నగువాటికి తినే తిండి బాగుండక పోవటం, ముఖ్యంగా ప్రోటీన్లు లేని తిండి కారణం. క్యాబేజి, చిక్కుడు, ఉల్లిపాయలు, క్యారట్లు, టొమాటోలు, గుమ్మడి, మున్నగు కూరగాయలను, అన్ని రకాల వళ్ళను విరివిగా పండించి తినటం వల్ల ఆహారాన్ని పుష్టికరమైన ఆహారంగా తయారు చేసుకోవచ్చును. అయితే ఈ ఆహారానికి తోడు పాలు, కోడిగ్రుడ్లు, చేపలు కూడా ఉండాలి.

ఈ కార్యక్రమం దారిలో పడగానే వాలంటరీ సంస్థల సహాయ సహకారాలతో ఇళ్ళల్లో పాఠశాలల్లో కూరగాయలు, వళ్ళతోటలను వేస్తారు. కమ్యూనిటీ తోటలను వేస్తారు. కోళ్ళ పెంపకం యూనిట్లను, మత్స్యసరోవరాలను ఏర్పాటు చేస్తారు. కుటుంబాలు చేపలను, కోళ్ళను పెంచటానికి ప్రోత్సాహం యిస్తారు. ఆహార, వ్యవసాయసంస్థ కోళ్ళ పెంపకం విషయంలో సూచించిన పద్ధతిని అనుసరిస్తే కోళ్ళకు తుల్యమైన ఆహారాన్ని యిచ్చినప్పుడు పెద్దసైజు కోళ్ళు, కోడిగుడ్లను, ఎక్కువ సంఖ్యలో రాబట్టవచ్చును. అదే కాకుండా మంచిఎరువు కూడా లభిస్తుంది. ఈ పద్ధతి ననుసరించి 40 పక్షులనుండి సంపాదించిన ఎరువు ఏడాదికి ఒక టన్ను ఎరువుగా ఉపయోగపడుతుంది. — ఇది ఒక ఎకరం వరిచేనుకు, రెండు ఎకరాల గోధుమ పంటకు, ఎకరం కూరగాయల తోటకు సరిపోతుంది ఉదాహరణకు, ఈ ఎరువును వాడుక చేయటం వల్ల గోధుమ పంట ఎకరానికి ఒక టన్ను చొప్పున పెరుగుతుంది.

ఈ కార్యక్రమంలోని ఒక లక్షణం ఏమంటే విస్తృతమైన శిక్షణ ఇవ్వబడుతుంది, ప్రయోగాలను చేసి చూపిస్తారు. అందువల్లనే దీనిని శిక్షణా సంస్థలు, గ్రామీణ విస్తరణ శిక్షణా కేంద్రాలు తదితర సంస్థల సన్నిహిత సహకారంతో నిర్వహిస్తున్నారు. గ్రామాలలో పని చేసే వేలాదిమందికి నైపుణ్యం కల్గించాలంటే వందలాది మంది ఉపాధ్యాయులు, శిక్షకులు, డిమాన్‌స్ట్రేటర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది.

పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వంటి పిల్లల తల్లులకు అదనపు ఆహారాన్ని లభింపచేసే కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. పశువుల సాంద్రతను పెంచి, పశు గ్రాసాన్ని ఎక్కువగా తయారు చేసి పాల ఉత్పత్తిని పెంచే ప్రయోగాత్మక ప్రాజెక్టులను నిర్వహిస్తారు.

రాష్ట్రం, ప్రాంతీయ కేంద్రాలు విత్తనాలను సరఫరాచేసే సాంకేతిక సలహాలు, సహాయాన్ని ఇచ్చి ఈ కార్యక్రమానికి సాయపడతాయి.

కాగా ప్రధానమైన కృషి ప్రజల వద్ద నుండి రావాలి. పంచాయితీలు, మహిళా సమితులు, యువక మండలులు, బ్లాకులు, గ్రామాలలోని వివిధ ఇతర సంస్థలు, పాఠశాలలు అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహించాలి. ఈ కార్యక్రమం యొక్క విజయం వారి ఉత్సాహం, సహాయం, కృషిపై ఆధారపడి ఉంటుంది.

ఐక్యరాజ్యసమితి సంఘాల యాజమాన్యాన కొనసాగుతున్న పుష్టికరమైన ఆహారం పరఫలా పథకాల అమలులో భారత ప్రభుత్వం పాల్గొంటున్నది. ఈ వ్యవహారకర్త ఢిల్లీలో ప్రత్యేక ప్రాంతీయోద్యోగిగా పని చేస్తున్నారు. —సం.]

సోవియట్‌తోడ్పాటుతో రెండు కొత్త ఫ్యాక్టరీలు

ఒప్పందంపై మాస్కోలో సంతకాలు

మాస్కో, మార్చి 28 : సోవియట్ సహాయంతో భారతదేశంలో రెండు కొత్త కర్మాగారాలు ఏర్పాటు చేసుకునేందుకు కుదిరిన ఒక ఒప్పందంపై నేడు ఇక్కడ ఉభయదేశాల ప్రతినిధులు సంతకాలుచేశారు.

వీటిలో ఇక కర్మాగారం సాలుసరి 10 వేల టన్నుల ఉక్కు కాస్టింగులు, రెండవది 16 వేల టన్నుల పంపులు, కంప్రెసర్లు తయారు చేస్తాయి.

భారత—సోవియట్ యూనియన్ సహకారం ఇంతకాలమునుపు ఈ రంగాలకు వర్తించలేదు.

ఆర్. కె. నెహ్రూ గోమికో చర్చలు

మాస్కో, మార్చి 29: శ్రీ ఆర్. కె నెహ్రూ నేడు రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమీకోతో కలుసుకొని ఆయనతో దాదాపు ½ గంటసేపు మంతనాలు జరిపారు. ఈమంతనాలు జయప్రదంగా జరిగినట్లు తెలుస్తున్నది.

సందర్భంలో వీరు నిరాయుధీకరణ అంతర్జాతీయ వ్యాపార మహాసభ, ఇంకా ఇతర అంతర్జాతీయ సమస్యలు గూర్చి వీరు చర్చించారు.

ఆ తర్వాత రష్యా సోవియట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ కజ్నెత్సోవ్, శ్రీ ఆర్. కె నెహ్రూతో విందుచేశారు.

లేఖలు

చిన్న గ్రామ పంచాయితీలు

ఆర్యా,

గ్రామ పంచాయితీలకు పలువిధములగు పన్నుల రూపమున ప్రజలిచ్చు ధనము సక్రమముగా ప్రజోపయోగమునకు వెచ్చించబడుట లేదను అభిప్రాయము ప్రజలలో ప్రబలముగా నున్నది. గ్రామ పంచాయితీ ఆదాయములో అధిక భాగము ఉద్యోగుల జీత భత్యములకు, కంట్రాక్టర్ల లాభమునకు ఉద్యోగుల మామూళ్ళకు వ్యయమగుచు చాల స్వల్ప భాగము మాత్రమే ప్రజోపయోగమునకు వచ్చుచుండుట లోకవిదితము. అందుచే గ్రామ పంచాయితీలు, ప్రజలను పన్నుల భారముతో కృంగదీయు సంస్థలుగా తయారైనవి. అనేక గ్రామములలోని ఇండ్ల పన్నులు పట్టణ గృహముల ఇండ్ల పన్నులకు తుల్యముగానున్నవి. గాన పంచాయితీల ధనములో వ్యర్థవ్యయము తగ్గించి ఆదాయములో కనీసము 80 శాతము ప్రజోపయోగమునకు వ్యయము గావలెనను నిబంధన యున్న కొంత మేలు కలుగును.

ఇది ఇట్లుండగా గ్రామ పంచాయితీ అధ్యక్షులలో చాలమంది నిరక్షరాస్యులుగా నున్నారు. కొందరు సంతకము మాత్రము చేయగలవారు. కొందరు వేలు ముద్ర మాత్రము వేయగలవారుగా నుండుట మిక్కిలి విచారకరము. గ్రామ పంచాయితీల వేల కొలది ధన మిట్లి విద్యావిహీనుల హస్తగతమై యున్న నది ఎట్లు సక్రమముగానిని యోగింపబడుచున్నదని తలంపవచ్చును. న్యాయ విచారణ జరుప నెట్లు సమర్థులగుదురు? వారి పాలనలో ధనము దుబారా అధికముగా నుండునని తలపవచ్చును. గ్రామ జనులలో నూటికి 70 మంది నిరక్షరాస్యులు. అందు కులాభిమానము హెచ్చు. గాన వారు పరిపాలనావిధాన మెట్లు జరుగుచున్నది గ్రహింపజాలరు. తెలిసియు వత్తిడుచుకొని లాభముండుటలేదు. స్వార్థపరులగు పార్టీ నాయకులు తమ యాటలు సాగి వచ్చుటకు గ్రామముల నిట్టివారి నాయకత్వమునకు వదలుచున్నట్లు తోచును. కులమతాభిమాన ముతకు హెచ్చు ప్రాముఖ్యముండుటచే విద్యావంతులకు స్థానము లభించుట లేదు.

మేజరు పంచాయితీల స్థితి ఇట్లుండ 500 జనాభాగల శివారు గ్రామములకు కూడా పంచాయితీల నేర్పరింప జూచుట మిక్కిలి విచారకరము. వాటి గ్రేడుచేత అదాయము లేని గ్రామ పంచాయితీలు, ప్రజోపయోగమగు పనులనెట్లు చేయగలవు? వాని స్వల్ప ఆదాయములో మూడు పాళ్ళు ఉద్యోగుల జీతభత్యముల క్రింద నరి పోవును. మిగిలిన దానిలో కంట్రాక్టర్లు లాభముల, మామూళ్ళు పోను మిగులునది శూన్యమేనని చెప్పవచ్చును.

గాన ప్రభుత్వము నిరుపయోగమైన చిన్న పంచాయితీల నేర్పరచు యత్నమును విరమించి కనీసము 50 వేల ఆదా వచ్చునట్లు, చిన్న పంచాయితీల నొక సమ్యాగా నేర్పరచుట మంచిది. పంచాయితీలలోని సిబ్బంది ఖర్చులు తగ్గించ వచ్చును. 50 వేలు ఆదాలోపు గల పంచాయితీలలో ఎగ్జిక్యూటివు ఆఫీసరు అవసరముగా తోచును. గ్రామ పంచాయితీ అధ్యక్షుడు విద్యావంతుడుగా నుండు నిబంధన చేయుటవసరము. గ్రామ పంచాయితీ సభ్యులందరూ నిరక్షరాస్యులైనప్పుడు గ్రామములోని విద్యావంతుని నొక్కని కో— అప్పు మెంబరుగా నెన్నుకొని వానిని గౌరవ కార్యదర్శిగా జేయుచుచున్నారు. ఇట్టి పంచాయితీలలోని అనవసర వ్యయము. దుబారా తగ్గించి చిన్న పంచాయితీల నేర్పరచు పద్ధతిని విరమించిన గ్రామములకు కొంత మేలు కలుగ వచ్చునని మనవి చేయుచున్నాను.

(కోదూరు) —మట్టి లక్ష్మీనరసింహం.

* * *

భద్రాద్రి గోదావరిరేవు- యాత్రికుల యాతనలు

ఆర్యా,

ఆనలి గట్టునుండి గోదావరిని దాటి భద్రాద్రికి పవిత్ర యాత్రికులలో పడవ నెక్కుటకు ముందు 2 ఫర్లాంగులు దిగిన తర్వాత భద్రాద్రివైపు 2ఫర్లాంగులు ఇసుకలో నడువవలసి వచ్చుచున్నది. ఆనలి ఈ గండ్ర ఇసుకలో నడవటం కష్టముగనుండగ మండుటెండలో స్త్రీలు అతకుట్లు, శాలువున్న ఇసుకలో కాళ్ళు మాడిపోవుచుండగా తంకను పిల్లలతో నిలువ వీడలేని ఆ చోట పరుగు లెత్తుచుండుట చాల హృదయవిదారకముగ నున్నది. 8—3—64 తేదిని ఆ సమయమున నేను ఒకడన్నే ఈ అవస్థను చూచి చాలా బాధ పడ్డాను. ఈ రేవు దాటించేటప్పుడు రెండు కర్రలు ఎవ్వరో గాని తలకొక పొవులా దగ్గరుపెట్టి సుంకము మాములు చేస్తున్నారు. ఈ పవిత్ర పెద్దు అదాయమునుండి కొంత వెచ్చించి దాటింపు రేవులో గోదావరి నదికి ఆనలి, యీవల గట్టులనుండి పడవవరకు రెల్లుగాని మరేదైనా చొప్పగాని వరపించి పెట్టినచో పైన గట్టు మట్టు వరపించి ఈ అగ్ని పరీక్షను తొలగించమని కోరుచున్నాను. కోటు పల్లి వగైరా రేవులలో ఇట్టి సౌకర్యము గలదు. ఈ విషయముల్లో ప్రభుత్వము, దేవస్థానం కమిటీవారు అప్పనివరిగ సత్వర చర్యలను గైకొని వెనువెంటనే శ్రీరామ సమిలోగానే ఈ పని చేయుస్తే నిత్యం వచ్చే యాత్రికులకు శ్రీరామసమికి వచ్చే యాత్రికులకు ఈ అగ్ని పరీక్షను తొలగించిన ఎంతో సహాయంచేసిన వారగుదురని యాశించుచున్నాను.

(ఉప్పేడ) పాలంకిదుర్గా ప్రభాకరము.

* * *

బియ్యంప్రొక్యూర్మెంటు ధరలు పెంపకం

ఆర్యా,

చిర కాలంగా ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు జరుగుచున్న అన్యాయాన్ని గుర్తించి ప్రొక్యూరుమెంటు ధరలు న్యాయమైన స్థాయికి నిర్ణయించుటకు శ్రీవర కృషి చేసి కృతకృత్యులైన ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ బాలరామరెడ్డిగారిని, రాష్ట్ర మంత్రివర్గాన్ని ఈ సందర్భములో అభినందిస్తున్నాను.

రాష్ట్రంలో గల మిల్లర్లందరు బజారులో గల హెచ్చు ధరలకు ధాన్యములు కొనుక్కొని వ్యాపారము చేసుకొనుచుండగా 22—12—63 న ప్రభుత్వము ఆకస్మాత్తుగా ఒక ప్రకటన జారీ చేసి మిల్లర్ల వద్ద ఆ రోజుకున్న నిల్వలో 40% అతి తక్కువ ధరలకు స్వాధీన పర్చుకున్న సంగతి అందరకు తెలిసినదే. అప్పటినుండి ఇప్పటివరకు తమ కొనుబడిలో 40 బియ్యము పై తక్కువ ధరలకే మన్నడి ప్రభుత్వ అర్డరుమేరకు మిల

వామపక్షం నాయకులపై చర్య తీసుకునే అవకాశం

సి. పి. ఐ. సెక్రెటేరియేట్ ఆలోచన: తమమీదవచ్చిన ఆరోపణలనుగూర్చి డాంగే వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 29: "పార్టీ క్రమశిక్షణను అతిక్రమించి" వక్రమార్గం భావించబడుతున్న కొందరు "వామపక్షం" నాయకులపై, కమ్యూనిస్టుపార్టీ సెక్రెటేరియేట్ ఏదో ఒక చర్య సిఫార్సు చేయవచ్చునని తెలుస్తోంది.

ఇది "పార్టీలో" ఉత్తరాలు సెక్రెటేరియేట్ మార్చి 13వ తేదీ సమావేశంలో పేర్కొన్నది.

దరిమిలా శ్రీ యు తులు ఎం. బసవపున్నయ్య, పి. రామమూర్తి, పి. సుందరయ్య వంటి కొందరు "వామపక్షం" నాయకులు, ఈ లేఖలు "మాటికి నూరుసార్లు నమ్మతగినవే" నంటూ పత్రికా ప్రకటనలు చేశారు.

పార్టీ స్థానికవ్యవస్థలో ఒకరైన శ్రీ ముజాఫర్ అహ్మద్, సుర్ ఇద్దరితో కలిసి, శ్రీ డాంగేను అధ్యక్షపదవినుంచి, పార్టీలో ఇతర ప్రముఖమైన పదవులనుంచి తొలగించాలనికూడా కోరారు.

నిన్న రాత్రి మాస్కోనుంచి తిరిగివచ్చిన శ్రీ డాంగే తమ సహచరులలో కొందరితో వేడు సమాలోచనలు జరిపారు.

వామపక్షనాయకులు చేసిన ప్రకటనలను ప్రస్తావించి శ్రీ డాంగే పి.టి.ఐ. విలేకరితో ఇలా అన్నారు: "పార్టీ జాతీయమండలిలోని ఈ పద్యులు తీసుకున్న చర్యలను నేను తీవ్రమైనవిగా భావిస్తున్నాను."

సెక్రెటేరియేట్ మార్చి 13వ తేదీన కొన్ని వ్యాసాలకు తాము కట్టుబడి ఉన్నామని శ్రీ డాంగే పేర్కొన్నారు.

డాంగే తప్పుకోవాలని గోపాలన్ సూచన

కొట్టాయం, మార్చి 29 శ్రీ ఎస్. ఎ. డాంగే "సమస్తవిధాల ఆరోపణలు బుజువైతే" పార్టీ అధ్యక్షపదవినుంచి అప్పటికప్పుడే లోక్‌సభలోని కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు కొట్టాయం పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ సూచించారు.

తమను నిర్బంధంనుంచి విడుదలచేసి ప్రభుత్వానికి పేరుపెట్టమని తెలుపుతూ, 40 సంవత్సరాల క్రితం శ్రీ డాంగే అనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాసినట్లుగా ఆరోపించబడిన లేఖల విషయమై వచ్చిన వివాదాన్ని ప్రస్తావించి శ్రీ గోపాలన్ ఇంకా ఇలా అన్నారు: "నేనైతే సంవత్సరాల క్రితమే అయినప్పటికీ, ఈ తాకీదుజీవితంలో ఎలాంటి బలహీనతనూ వ్యక్తంచేసి, ప్రజలకు ద్రోహంచేసిన ఒకవ్యక్తికి ఒక విప్లవకారునికి వాయకత్వం వహించజాలడు. ఆయన ((శ్రీడాంగే) ఏ పి. ఐ. అధ్యక్షపదవినుంచితప్పకోవటం తమకు, కమ్యూనిస్టు పార్టీకికూడా ఉత్తమం. ఇది తీవ్రమైన వ్యవహారం. పార్టీసభ్యులు దీనిని తేలికగా తీసుకోలాంటే."

ముగ్గురు ప్రముఖ సభ్యుల ప్రకటన

కలకత్తా, మార్చి 28: శ్రీ ఎస్. ఎ డాంగేను "అధ్యక్షపదవినుంచే కాక, పార్టీలోని ప్రముఖ పదవు లన్నిటినుంచికూడా" వెంటనే తొలగించాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి సభ్యులు శ్రీయుతులు ముజాఫర్ అహ్మద్, ప్రమోదదాస్‌గుప్త, హరికృష్ణకోనార్ నేడు సూచించారు.

1924 లో పిలాపూర్ జైల్‌నుంచి శ్రీ డాంగే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాసినట్లుగా ఆరోపించబడిన ఒకలేఖ ఆధారంగా వీరు ఈ సూచనలేశారు.

అది "పోర్జరీ"లేఖ అనిఅభిప్రాయపడి సి.పి.ఐ కేంద్ర సెక్రెటేరియట్ చేసిన ప్రకటనను కూడా ఈ ముగ్గురుసభ్యులు విమర్శించారు.

వీరుచేసిన ప్రకటనలో ఇంకా ఇలాఉంది: "ప్రచార లిఖితపత్రి భాండాగారానికి వెళ్లిన శ్రీ బసవపున్నయ్య, మరికొంతమంది బాధ్యతగల కామ్రేడ్లు అలేఖ నిజమైనదేనని ఖచితంగా ప్రకటించారు. వారు శ్రీ డాంగే దస్తూరిని గుర్తుపట్టారు. శ్రీ డాంగే వ్రాసిన మరికొన్ని లేఖలుకూడా అక్కడఉన్నాయనీ, దస్తూరికూడా అట్లాగే ఉన్నదనీ తెలుస్తోంది. దీనివిషయమై శ్రీ డాంగే బ్రిటిష్ ప్రభుత్వానికి సేవచేయడానికి సంసిద్ధం తెలుపుతూ అలేఖవ్రాసిన మాట యదార్థమే నన్న నమ్మకం మాకూ కలిగింది.

"ప్రకటన జారీచేసేముందు కేంద్ర సెక్రెటేరియట్ వ్యవధిగా ఆలేఖను చూచేందుకు అతడు వ్రాసిన లిఖితపత్ర భాండాగారానికి వెళ్లనైనా వెళ్లలేదు. అయినప్పటికీ "అట్టి లేఖలు వ్రాయటం ఎన్నడూ జరుగలేద"ని ఖచ్చితంగా ప్రకటించారు. ఇది కేవలం సిద్ధాంత విద్రోహవర్గం నాయకుడు శ్రీ ఎస్ ఎ డాంగేను రక్షించడానికి ఆ వర్గవారు చేసిన చౌకబారు ఎత్తుఅని మాకు నమ్మకం కలిగింది.

"కేంద్ర సెక్రెటేరియేట్ మాపేర ఉంచిన నమ్మకం కలిగించలేక పోయాయి. వారు పార్టీ ప్రయోజనాలకు సమగ్రతకు తీరని అపచారంచేశారు. మార్క్సిస్ట్-లెనిన్‌వాదమంటే ఎలా ఉన్నా, శ్రీ ఎస్ ఎ డాంగే వ్రాసిన అలాంటిలేఖను ఏ పెద్దమనిషి, దేశభక్తుడు చేరకగా ఏమీకోలేడు. శ్రీ డాంగేను పార్టీలోని అన్ని ప్రముఖ పదవులనుంచి తప్పించి, విచారణ జరిపించటం కనీసంగా జరుగవలసిన పని."

పై దరాబాదు, మార్చి 29: నిజామాబాదుజిల్లా కామారెడ్డి తాలూకాలోని మదికుంట గ్రామంలో మార్చి 22 వ తేదీ సాయంత్రం అగ్నిప్రమాదంలో వాలుగు గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. నిర్వాసితులకి ఇళ్లు మరణించింది.

హంగరీకి కృశ్చేవ్ ప్రయాణం

మాస్కో, మార్చి 29. హంగరీకి స్నేహపూర్వకమయిన సందర్శన నిమిత్తం సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నేటి రాత్రి రైలులో బయలుదేరి వెళ్లారు. బహుశః వారం రోజులుండి వస్తారని పరిశీలకులు భావిస్తున్నారు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గనాయకుడుగా ఆయన వెళ్లారు. హంగరీని రష్యన్ సైన్యం విముక్తి గావించిన 19 వ వార్షికోత్సవాలుకూడా ఈ సందర్భంలో జరుగుతాయి. వెంట శ్రీ గ్రోమికో, పార్టీ కార్యదర్శి శ్రీ అండ్రోపోవ్ వున్నారు

బుడాపెస్ట్‌లో కమ్యూనిస్టు అధినేతల సమావేశం జరుగగలదన్న వార్తలను అబిజ్ఞులు త్రోసిపుచ్చారు. అయితే ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ జరగాలని ప్రెంచి, డచ్, కెనడియన్, పార్టీ కాంగ్రెసులలో సూచన చేయబడినట్లు మాత్రం ప్రచారం తెలిసింది. దీని అర్థం రష్యా వప్పుకున్నట్లేనని అంటున్నారు. బహుశః క్రుశ్చేవ్ అక్కడ వుండగానే చైనా పార్టీకి హాటులున సమాధానం రాగలదని భావిస్తున్నారు. ఐదు నెలలుగా చైనా దూషణలను రష్యా మౌనంగా భరిస్తూ వచ్చింది.

సమితి జీపు బోల్తా: డ్రైవరుకు గాయాలు

హనుమాన్ జంక్షన్, మార్చి 30 — నూజివీడు పంచాయతి సమితికి చెందిన జీపు మొన్న ఉదయం జి ఎస్. టి. రోడ్డుపై 3 సార్లు బోల్తాపడినందున, జీపు డ్రైవరుకు ప్రమాదమైన గాయాలు తగిలాయి. జీపులో కూర్చొని వుండిన సమితి ఓవర్‌సీర్‌కు కూడా గాయాలు తగిలాయి.

జీపు కమాన్‌కట్టు విరిగి ఈ ప్రమాదం సంభవించినదని తెలుస్తున్నది. గాయపడిన వారికి స్థానిక వైద్యశాలలో డాక్టర్ కె. వి. రంగారావు ప్రథమ చికిత్స చేశారు. (స్వ.వి.)

కడపలో బస్సు ప్రమాదం

కడప, మార్చి 30 మొన్న ఉదయం 7 గంటలప్పుడు ఇక్కడ 7 రోడ్లవద్ద 17 ఎండ్ల యుపకుడు బస్సు ప్రమాదానికి గురయినాడు. హోటల్ సర్వర్ అయిన ఈ యువకునిపై బస్సు పోయింది. వెంటనే ఆ యువకుణ్ణి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ ప్రమాద విషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

జనరల్ గ్యాని

విక్టోరియా, మార్చి 30. సమితి సేనాని జనరల్ గ్యాని నిన్న సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌ను కలుసుకున్నారు.

భారత సేవాసమాజ్ స్కీల్‌లాండ్ అంతర్జాతీయ కార్యక్రమాలవారి ఆధ్వర్యాన ఈ మధ్యను మద్రాసులో జరిగిన ఒక విద్వద్గోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి విలియం పి. టూహస్ట్ (స్కీల్‌లాండ్) ముఖ్యమంత్రికి స్వాగతంచెప్పారు.

కృష్ణానదీ జలాల మళ్లింపు ప్రతిపాదన

మైసూరు వ్యతిరేకత: నిజలింగప్ప వెల్లడి

బెంగుళూరు, మార్చి 29 కృష్ణానదీ జలాలను పడమరగా మళ్ళించే ప్రతిపాదన 'అత్యంత అశాస్త్రీయమైనది, అనివేశమైనది, అవసరమైనది' అని మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప శాసన సభలో పేర్కొన్నారు.

ఈ మళ్ళింపును తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన తెల్పారు. 1964-65 సంవత్సరపు గ్రాంటుల తాలూకు చివరి పద్దులపై జరిగిన చర్చకు ఆయన నేడు జవాబిచ్చారు.

సేద్యం విషయంలో మహారాష్ట్రా, మైసూరు రాష్ట్రాలస్థితి బాగుండలేదని, అందువల్ల ఈ రెండు రాష్ట్రాలకు ఎక్కువ మొత్తంలో నీటిని యివ్వాల్సి ఉన్నదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గోదావరినది ఉన్నదని, గోదావరి నదీజలాలను వినియోగించుకోవటానికి ఆంధ్రప్రదేశు కేంద్రం సాయపడవచ్చునని ఆశిస్తున్నామని ఆయన తెల్పారు.

ముఖ్యమంత్రి ఇంకా యిలా అన్నారు:— "కృష్ణానదినుండి లభించే నీరు ప్రస్తుతం చెప్పబడుతున్న పరిమాణం 1900 శ. కో. మ. అ. చాలా ఎక్కువగా ఉంటుంది. మరో 700 లేక 800 శ. కో. మ. అ. నీరు లభించవచ్చును. అందువల్ల తమకీ నదీజలాల్లో న్యాయసమ్మతమైన వాటా రావాలని మైసూరు, మహారాష్ట్రా కోరుతున్నాయి.

ఈ యావత్తు వ్యవహారాన్ని గూర్చి ప్రభుత్వాన్ని విమర్శించేవారు నిరాశ, నిస్పృహలను చెందవలదని ఆయన కోరారు.

మాజీమంత్రి శ్రీ అన్నారావు గణముఖి (ప్రస్తుతం కృష్ణానదిలో సుమారు 120 శ. కో. మ. అ. నీరుమాత్రమే ఉన్నదని అన్నారని, 220 శ కో. మ. అ. నీరు కావలసిన ఎగువకృష్ణాప్రాజెక్టు నిర్వహణకు పూనుకోవటంలో ప్రభుత్వ�యొక్క వివేకం ఏమైందని ఆయన అడిగారని శ్రీ నిజలింగప్ప తెల్పారు. ఆయన యిచ్చినవివరణ సరియైనదికాదని, ఇది ప్రమాదకరమైన ప్రకటనని ముఖ్యమంత్రి అన్నారు. కొంతమంది రాయచూర్‌వెళ్లి అక్కడ 120 శ. కో. మ. అ. నీరుమాత్రమే ఉన్నదని, అందువల్ల ప్రభుత్వం ఆల్మట్టివద్ద మాత్రమే డాంనిర్మిస్తుందని నారాయణపూర్ వద్ద నిర్మించదని చెప్పిన విషయం తమకు తెలుసునని ఆయన చెప్పారు. వారే బీజపూర్ వెళ్లి ప్రభుత్వం ఆల్మట్టివద్దకాకుండా నారాయణపూర్‌వద్దమాత్రమే డాం నిర్మించమన్నదని చెప్పారని ఆయన తెల్పారు.

రెండుచోట్లా ఒకేసారి నిర్మాణం సాగించటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ రెండు పథకాలను కేంద్రప్రభుత్వానికి పంపించామని, కేంద్రం సాంకేతికతాత్రుమతిని యిచ్చిందని ఆయన చెప్పాడేశారు.

'ఆంధ్రపత్రిక' విలేకరి ఇలా వ్రాస్తున్నారు: "గుల్బర్గీసంఘం నివేదిక ప్రకారం కృష్ణాజలాలను పశ్చిమంగా మళ్ళించకుండా మహారాష్ట్రా, మైసూరు రాష్ట్రాలకు కృష్ణాబేసిన్‌లో ఎక్కువనీటా రావాలి. 600 టి. ఎం. సి. అడుగులనీరు మైసూరు రాష్ట్రానికి చాలదు కనీసం 1200 టి. ఎం. సి. అడుగులనీటినైనా మైసూరుకు యివ్వాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అన్నారు.

కల్యాణదుర్గంలో వర్తకుల హర్తాళ్

కల్యాణదుర్గం, మార్చి 28: రాయదుర్గం ఆసిస్టెంటు కమిషనరుగా టాక్సు ఆఫీసరు తమపట్ల అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా వేడిక్కడ వ్యాపారులంతా హర్తాళ్ జరిపారు. అన్నిరకాల వ్యాపారము బంద్ అయింది.

తీర్పులు వ్రాయని కేసుల రికార్డులు

కొవ్వూరు మేజస్ట్రేటు ఇంటిలో దొరికిన వైనం

(స్వకీయ విలేకరి)

నెల్లూరు, మార్చి 30: నెల్లూరుజిల్లా కొవ్వూరు జుడీషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు శ్రీ నాగభూషణరావు ఇంటినుండి సుమారు 600 కేసుల తాలూకు రికార్డులను నెల్లూరుజిల్లా జడ్జీ శ్రీ ఎం. రామచంద్రరాజు స్వాధీన పరచుకున్నట్లు తెలిసింది.

స్వాధీనము చేసుకున్న రికార్డులు 1961 నుండి ఇప్పటివరకు జరిగిన కేసు తాలూకువి ఈ కేసుల విషయంలో తీర్పులు చెప్పడం జరిగింది కాని ఆ తీర్పులు వ్రాయబడివుండలేరట.

ఈ సందర్భంగా జిల్లాజడ్జి శ్రీ ఎం రామచంద్రరాజు పై రికార్డులను స్వాధీనము చేసుకున్నట్లు తెలుస్తున్నది.

పప్పు సోమసుందరం మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 30. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పనిచేస్తున్న ప్రముఖ న్యాయవాది శ్రీ పప్పు సోమసుందరం నేటి ఉదయం 8 గంటలకు గుండెజబ్బుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు.

ఉదయంపీకారుమండిరాగానే ఆయనమరుగెల్లోనొప్పి గా ఉన్నదన్నారు. వెంటనే వైద్యసహాయం అందేలోపున ఆయన మరణించారు. ఆయనకు ఏడుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో, మాజీ అడ్వకేటు-జనరల్ (శ్రీ కృష్ణమరనరాజు కీ. శే. శ్రీ పోసుమందిరం గుణగారాలను ప్రస్తుతించారు (ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. పంచాదారెడ్డి కూడా ఆయనకు జోహార్లు అర్పించారు.

సోమసుందరం పేద విద్యార్థులకు సైకిళ్లేకాక వివిధ సాంఘిక సాంస్కృతిక సంస్థలకు ఉదారంగా విరాళాలిచ్చియున్నారు.

కుర్నూలు స్టేషనువద్ద జరిగిన సంఘటన

మరికొన్ని వివరాలు: హంతకుడు పాకిస్తానీ

కడియాపట్నం, మార్చి 29: గత గురువారంనాడు ఒక రైలుపెట్టెలో పోటుకోసం జరిగిన కలహం సందర్భంలో కత్తిపోటుకు గురియై మరణించిన స్త్రీ, ఆమెతోపాటే కత్తిపోటుకు చనిపోయిన ఆంధ్ర రిజర్వుపోలీసు భార్యకాదని, అతని స్నేహితుని భార్యయనీ తెలిసింది. ఆ స్నేహితుడు నీపాలో పీడబ్ల్యూడిలో పనిచేస్తున్నాడు. పెంపవ దొరకని కారణాన భార్యను, బిడ్డను, అతనివెంట ఆంధ్రలోని ఆమె పుట్టింటికి పంపించాడని తెలిసింది.

ఇంకో విశేషంకూడా తెలియవచ్చింది ఆ దుండగుడు—అతన్నికూడా నలుగురూకలిసి ఆ పెట్టెలో అక్కడికక్కడే చంపివేశారు భారతీయుడుకాదని, పాకిస్తానీ అని పోలీసులు అనుమానిస్తున్నారు.

కుర్నూలుస్టేషన్‌వద్ద జరిగిన ఈసంఘటన పలితంగా మొత్తం 6 గురు చనిపోయారు 40 మంది గాయపడ్డారు. కిర్లోస్కర్ విస్తరించకుండా వు డేనిమిత్తం పోలీసులు. 76 మందిని అరెస్టుచేశారు.

పూర్ణియావట్టణంలో చాలా కత్తులను, బాకులను, పెద్ద చాకులను చాలవాటిని పోలీసులు ఈవారంలో స్వాధీనంచేసుకున్నారు ముగ్గురిని అరెస్టుచేశారు.

పోమమందిరం గుణగారాలను ప్రస్తుతించారు (ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. పంచాదారెడ్డి కూడా ఆయనకు జోహార్లు అర్పించారు.

సోవియట్ నాయకత్వానికి ఎసరు: చైనా ప్రయత్నం

బాహాటంగా తెగనాడటానికి పెకింగ్ సన్నాహాలు

టోక్యో, మార్చి 29:

ప్రస్తుత సోవియట్ నాయకులు కమ్యూనిస్టు ఉద్యమానికి ద్రోహం చేస్తున్నారనీ, వారు యదార్థమైన మార్క్సిస్టులు కారనీ బాహాటంగా తెగనాడటానికి చైనా అవసరమైన సన్నాహాలు చేస్తోందని చెప్పేందుకు విస్పష్టమైన సూచనలు ఇనుమడింపుగా కనిపిస్తున్నాయి.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వాన్ని మాస్కో కోల్పోయిందనీ, ఇకమీదట అవిర్భేదాల మార్క్సిస్టు నాయకత్వం కోసం, మార్గదర్శకత్వంకోసం పెకింగ్‌మీదనే ఆధారపడాలనీ చైనా భావిస్తున్నట్టు దీనిని బట్టి అర్థమవుతోంది.

చైనీయుల అధికారవార్తాసంస్థ ఇటీవల అందజేసిన సమాచారాన్ని అనుశీలనంచేస్తే ఇలాంటి పరిణామం సంభవించగలదని తోచవచ్చు.

ఉదాహరణకు నిన్న సిన్‌హువా వార్తాసంస్థ ఈనెల ప్రారంభంలో జపాన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "అకహాటా" "రెడ్‌ఫ్లాగ్"లో ప్రచురించిన ఒక వ్యాసాన్ని చాలావరకూ ఉటంకించింది. ఈ వ్యాసం అమెరికాను విమర్శించటంతో, సిద్ధాంత విద్రోహులంటూ సోవియట్‌నాయకులను కూడా తెగనాడింది. జపాన్ కమ్యూనిస్టు పార్టీ పెకింగ్ వంతాను అనుసరిస్తోంది. దానితాలూకు పత్రిక ప్రచురించే వ్యాసాలు చైనీయుల భావాలను యథాతథంగా ప్రతిబింబిస్తాయి

ప్రస్తుత సోవియట్ విధానాలు కమ్యూనిస్టు వ్యతిరేకమైనవంటూ ఈ వ్యాసం తీవ్రమైన ఆరోపణచేసింది. "ఆధునిక సిద్ధాంత విద్రోహం" అతిక్రమణ ప్రజలకు, విప్లవానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి వ్యతిరేకమైనదిగా పరివర్తనం చెందుతుందని పేర్కొన్నది.

నేడుకూడా సిన్‌హువా వార్తాసంస్థ ఉత్తరకొరియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "కెయుంగ్ రొజా" ("శ్రామికులు")లో ప్రచురితమైన ఒక వ్యాసాన్ని తిరిగి ప్రచురించడానికి తాత్పర్యం ప్రత్యేకించింది. కమ్యూనిస్టు దేశాలలో బూర్జువా జీవన విధానాన్ని ప్రవేశపెట్టడానికి, కమ్యూనిస్టు జీవన విధానాన్ని మట్టుబెట్టి, పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించడానికి సోవియట్ నాయకత్వం బుద్ధిపూర్వకంగా పనిచేస్తోందని ఈ వ్యాసం వ్యంగ్య ధోరణిలో మాటాడింది. సిద్ధాంత విద్రోహం, పాశ్చాత్య బూర్జువా జీవన విధానం పినతండ్రి, పెద్దతండ్రి పిల్లలనీ, సిద్ధాంత విద్రోహం బూర్జువా జీవన విధానానికి తొత్తు అనీ ఈ వ్యాసం పేర్కొన్నది.

ఈనాడు రష్యాలో కనిపిస్తున్న పాశ్చాత్య జీవన విధానాన్ని "సిద్ధాంత విద్రోహులు బుద్ధిపూర్వకంగా ప్రవేశపెట్టారనీ, సోవియట్ నాయకులు అమెరికా జీవన విధానాన్ని వ్యాప్తిలోకి తెస్తేందుకు కమ్యూనిజాన్ని వాళనం చేస్తున్నారనీ ఈవ్యాసం వివరించింది. "చివరకు ఎలాగైనా పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించాలి"ని మాస్కో సంకల్పించిందనీ, అందువల్ల "సామ్రాజ్య వాదానికి, అధునిక సిద్ధాంత విద్రోహానికి వ్యతిరేకంగా కొనసాగించే పోరాటంలో. "పాశ్చాత్య జీవన విధానానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అతి ముఖ్యమైన భాగమనికూడా తెలియజేసింది.

చైనీయులతో మంగోలియన తగాదా

15 మందికి తీవ్ర గాయాలు

పెల్‌గ్రేడ్, మార్చి 29: ఒక చైనీయుడు తనకు రావలసిన జీతం సరిగ్గా ముట్టలేదంటూ ఏర్పాటు చేసినమీదట, ఒక మంగోలియన్ భవన నిర్మాణస్థలంలో జరిగిన కొట్లాటలో 15 మంది చైనీయులు, మంగోలియన్‌లు తీవ్రంగా గాయపడ్డారని యుగోస్లావియా వార్తాసంస్థ టాన్‌జగ్ నిన్న తెలియజేసింది.

ఈ సందర్భంలో ఇద్దరు చైనీయులు అరెస్టు చేయబడ్డారనీ, వీరు వ్యాయస్థానంలో అప్పీలు చేసుకోవచ్చునని యుగోస్లావ్ అధికార వార్తాసంస్థ "టాన్‌జగ్" ప్రకటించింది.

ఇలాగోలు "అకస్మాత్తుగా గైరు పోజరుగుతుందుకు" ఒక చైనా కార్మికునకు ఒక మంగోలియన్ కాషియర్ జీతంగ్గించి ఇచ్చినందువలనే ఈ కొట్లాట సంభవించింది. ఈ సంఘటనపై మంగోలియా విదేశాంగశాఖ, చైనా రాయబారి కార్యాలయానికి నిరసన తెలియజేసింది.

సుమారు 6 వేలమందితో కూడిన ఒక కార్మికదళంలో భాగంగా కొంతమంది చైనీయులుకూడా ఉన్నారనీ, 1961 లోకుదుర్చుకున్న ఒక ఒప్పందంక్రింద వారిని పంపటం జరిగిందనీ, నేటి వేతనాలకంటే ఒప్పందం కాలపరిమితి తీరిపోతుంది కాబట్టి వారిని ఉపసంహరించటం జరుగుతుందనీ టాన్‌జగ్ ప్రకటించింది. చైనీయుల ఉపసంహరణవల్ల మంగోలియా ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగులవచ్చునని వివరించింది. అయితే గత కొన్ని మాసాలుగా చైనీయులు చేస్తున్నపని మాత్రమే నేనేనికూడా పేర్కొన్నది.

బడుగుదేశాలకు ఆర్థిక సహాయం

అమెరికా కార్మిక నాయకుని సూచన

వాషింగ్టన్, మార్చి 30: ప్రపంచంలో బడుగుదేశాలలో శాంతికి సంబంధించిన విప్లవభరణను ప్రారంభంచేస్తూ, ఉద్యమం క్రింద ఆదేశాలకు 20 వేల మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని చేయడానికి అమెరికా సంసిద్ధంకావాలని అమెరికా ఆటో కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ వాల్టర్ రాయిథర్ సూచించారు.

అమెరికా గనుక ఇట్లాచేస్తే రష్యాకూడా ఇందులో పాటికిదిగి, ఆయుధ నిర్మాణ కార్యక్రమాలకు పూనుకోవలసిన స్థితిలోపడుతుందని ఆయన తీర్మానం చెబుతున్నారు.

ఈ విషయాలను శ్రీ రాయిథర్ ఒక నివేదికలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ఉద్యమానికి తమవ మైన దబ్బును, దేశంలో నిరుద్యోగాన్ని తొలగించి, వృధా అయిపోతున్న అంగబలాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాధించుకోవచ్చునని ఆయన సూచించారు.

అమెరికా నిర్వాహకాలు ఈ శాంతి ఉద్యమంకోసం 5 వేల మిలియన్ డాలర్లను సమకూర్చడం తగునని గూడా ఆయన అన్నారు.

మనిఆర్డరు ఫారాలు

మదరాసు, మార్చి 29: 1964 మార్చి 1 వ తేదీకి ముందు జారీచేయబడినమనిఆర్డరు ఫారాలను ప్రజలు ఉపయోగించే టట్లయితే వాటిమీద ఆపోస్టేను ముద్రలేనప్పటికీ, అని స్వీకరించబడతాయని తంతి ఆపోశాఖ డైరెక్టర్ జనరల్ (మ్యాడిల్స్) ప్రకటించారు. అయితే అలాంటి అలాంటి సందర్భాలలోపూర్తి కమిషన్ వసూలు చేయబడుతుంది. ఆపోస్టేను ఏమీ లేదే ముద్రలేని అలాంటి మనిఆర్డరు ఫారాలను ఏప్రిల్ 30 వరకు మాత్రమే స్వీకరిస్తారు.

ఉపప్రధాని పదవి: నెహ్రూ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

శాశ్వతమైన వర్గ కాలాలదు. ఈ నిర్వాహకులంగా ప్రధానమంత్రి కార్యాలయంలో పని సమర్థతతో, చురుకుగా నిర్వహించబడుతోందనికూడా చెప్పారు.

శ్రీ మోరార్‌జీ దేశాయి ఒక అధికారిణ లేదనీ, మంత్రుల నియామకాన్ని గూర్చి సభలో చర్చించేలులేదన్నారు. ఈ నియామకాలు ప్రధానమంత్రి సలహాపై రాష్ట్రపతి చేస్తున్నవనీ, వీటిపై ప్రశ్నలను అనుమతించే సంప్రదాయం ఇంతకుముందు సభలో లేదనీ చెప్పారు. ఈ నియామకాలమీద చర్చ జరగవస్తే, ఏ పార్టీలు చేసేందుకు ప్రధానమంత్రికి వ్యక్తిగతంగా ఉన్న పొక్కునుకూడా ప్రశ్నించే అవకాశం ఏర్పడుతుందన్నారు.

ఇందులో అధికేపించదగు అంశమేమీలేదని సలాపతి అన్నారు.

డా. రామమనోహర్ లోహియా మాట్లాడుతూ, (ప్రధానమంత్రికి, ప్రత్యేకించి ఏశాఖా లేని మంత్రికి మధ్య అధికారాల విభజనలో ఒక తికమక ఉన్నదని చెప్పారు.

"నాకు, శ్రీ లాల్‌బహదూర్‌కు మధ్య ఎట్టి తికమకలేదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

అలాకుమునుపు విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వుక్రింద ప్రధానమంత్రి జారీచేసిన ఒక ఆదేశాన్ని అనుసరించి, ప్రత్యేకించి ఏ శాఖాలేని మంత్రి, ఏదేశీ వ్యవహారాలశాఖ, అణుశక్తిశాఖ, సంస్థానాల కార్యాలయాలలోనుంచి పనిచేస్తారని మాన్తున్నారని సభవారికి చెప్పారు. ఆపనరమైనప్పుడు ఆయన (ప్రధానమంత్రి వద్దనుంచి నిర్దిష్టమైన ఉత్తర్వులు పొందుతున్నారనికూడా తెల్పారు

(ప్రత్యేకించి ఏ శాఖాలేని మంత్రికి వ్యక్తిగతంగా కానవచ్చిన సిబ్బంది మినహా, విడిగా వేరే సిబ్బందిని నిర్వాహణ చెయ్యలేదనీ, విదేశీ వ్యవహారాలశాఖ, మంత్రివర్గ కార్యాలయం అవసరమైన సహాయం అందిస్తున్నాయనీ కూడా శ్రీమతి మీనన్ వివరించారు.

ఆగ్నేయ రైల్వే

1964 ఏప్రిల్ 1 వ తేదినుంచి అమలునకు రాగల -- వేసవికాలపు రైళ్ళ రాకపోకల వేళలలో ముఖ్య మార్పులు

1964 ఏప్రిల్ 1 నుంచి క్లెంటిల్స్‌లో సాధారణ మార్పులు వుండును. వివిధ విభాగములలోని ఇంజనీరింగు పనులు అభివృద్ధిచేయబడుచుండుటవలన రైళ్ళ రాకపోకల వేళలును హెచ్చించి, ప్రయాణ కాలమును తగ్గించుటకు సాధ్యములౌతున్నవి.

1. 1-4-1964 నుంచి మెయిల్ & ఎక్స్‌ప్రెస్ బండ్ల రాకపోకల వేళలు

2	అప్	హౌరా-బాంబే మెయిల్	హౌరా	పోక 18-05
			నాగపూర్	రాక 17-25
30	అప్	హౌరా-బాంబే ఎక్స్‌ప్రెస్	హౌరా	పోక 10-20
			నాగపూర్	రాక 11-50
3	అప్	హౌరా-మద్రాస్ మెయిల్	హౌరా	పోక 13-15
			వాల్తేరు	రాక 10-35
37	అప్	హౌరా-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	హౌరా	పోక 19-00
			వాల్తేరు	రాక 18-25
45	అప్	పూరి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్	పూరి	పోక 21-25
			వాల్తేరు	రాక 12-00
8	అప్	హౌరా-పూరి ఎక్స్‌ప్రెస్	హౌరా	పోక 20-45
			పూరి	రాక 09-40
83	అప్	హౌరా-రాంచి ఎక్స్‌ప్రెస్	హౌరా	పోక 20-25
			రాంచి	రాక 08-10
88	అప్	టాటా-పాట్నా ఎక్స్‌ప్రెస్	టాటానగర్	పోక 18-00
			గోమో	రాక 00-16
24	అప్	రాంచి-పాట్నా ఎక్స్‌ప్రెస్	రాంచి	పోక 18-00
			గోమో	రాక 23-18
34	అప్	బిలాస్‌పూరు-ఇండోర్ ఎక్స్‌ప్రెస్	బిలాస్‌పూరు	పోక 09-50
			కట్ని	రాక 18-35
1	డౌన్	బాంబే-హౌరా మెయిల్	నాగపూరు	పోక 12-00
			హౌరా	రాక 11-10
29	డౌన్	బాంబే-హౌరా ఎక్స్‌ప్రెస్	నాగపూరు	పోక 14-25
			హౌరా	రాక 16-20
4	డౌన్	మద్రాస్-హౌరా మెయిల్	వాల్తేరు	పోక 16-10
			హౌరా	రాక 13-30
38	డౌన్	మద్రాస్-హౌరా ఎక్స్‌ప్రెస్	వాల్తేరు	పోక 05-05
			హౌరా	రాక 05-45
46	డౌన్	హ

కామరాజ్ పథకం

పూర్తిగా అమలుపరచడం సాధ్యంకాలేదని శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28 :—కాంగ్రెసు సంస్థను పటిష్టం చేసేందుకు రూపొందిన కామరాజ్ పథకాన్ని పూర్తిగా అమలుచేసే వీలుకలుగలేదని ప్రత్యేకించి ఏ శాఖలేని కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహాదూర్ శాస్త్రి నేడు ఇక్కడ చెప్పారు.

అయితే, ముఖ్యంగా సంస్థను పటిష్టం చేయడానికి, కేంద్ర, రాష్ట్ర స్థాయిలు రెంటిలోనూ ప్రభుత్వ, వ్యవస్థా విభాగాల మధ్య సన్నిహిత సమన్వయం సాధించడానికి కొన్ని ప్రధానమైన నిర్ణయాలు జరిగాయనటంలో సందేహంలేదని కూడా శ్రీ శాస్త్రి ఇక్కడ పత్రికా రచయితల క్లబ్ విందులో విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా తెల్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, తాము స్వయంగా రూపొందించిన ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేయగలరన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు ఇటీవల కొన్ని చర్యలు తీసుకున్నారని శ్రీ శాస్త్రి చెప్పారు. పలువురు సీనియర్ కాంగ్రెసువాదులు వివిధ రాష్ట్రాలలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేశారనీ, ఆయా రాష్ట్రాలలో ముగ్గురు వ్యవస్థా విభాగం ప్రతినిధులు, ముగ్గురు ప్రభుత్వ విభాగం ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటైన సమన్వయ సంఘాలతో సమావేశం కావటమే వీరి ప్రధాన కర్తవ్యమనీ వివరించారు.

కాంగ్రెసు వాయకులు మధ్య ప్రదేశ్, ఒరిస్సా, బెంగాల్, అస్సాంవంటి రాష్ట్రాలకు వెళ్లాలని కాంగ్రెసు అధ్యక్షుడు ఇటీవల విన్నయించారనీ, ఈ విధమైన కృషి అప్పుడే ప్రారంభమైనదనీ, పథకం విజయవంతం కాగలదని తాము ఆశిస్తున్నామనీ చెప్పారు.

తాముకూడా ఆ పథకానికి కట్టుబడి ఉన్నప్పటికీ, మొరాజీ సహచరుల సందర్శనీ బయట విడిచిపెట్టి తాము తిరిగి ప్రభుత్వంలో చేరినందువల్ల ఇప్పుడు పెద్ద వేరన్నులమనీ అంతకుముందు శ్రీ శాస్త్రి అన్నారు.

గిరిజన ప్రాంతాల్లో విమానాలద్వారా గస్తీ

మతకల్లోల నివారణకు చర్య : ప్రభుత్వాలోచన

రాంచి, మార్చి 28: తూర్పు పాకిస్తాన్‌లో మత కలహాల ప్రభావంవల్ల, బీహార్‌లో కల్లోలాలు చెలరేగిన బీహారు గిరిజన ప్రాంతాలలో విమానాలద్వారా గస్తీ ఏర్పాటు చేయాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు, 30 వ తేదీన న్యూఢిల్లీలో దేశీయాంగమంత్రితో ఒరిస్సా సమాలోచనలో ఇందుకు సంబంధించి నిర్ణయం జరుగవచ్చునని తెలుస్తోంది.

కొండజాతి మూకలు ఎక్కడెక్కడ ఉన్నదీ విమాన గస్తీలవల్ల తెలుస్తుందని, వారిని ఇతరత్రా కదలిపోకుండా నివారించవచ్చునని ఈ ఏర్పాటు ఉద్దేశ్యం.



జినీవాలో మార్చి 23 న ప్రారంభమైన అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధి సంఘసమావేశ దృశ్యం. ఈ సభలో వివిధ దేశాల ప్రతి నిధులు 2000 మంది పాల్గొన్నారు. స్విస్ అధ్యక్షుడు లుడ్విగ్ మోస్ ప్రారంభోపన్యాసం చేస్తుండగా తీసిన ఫొటో ఇది.

ఆర్థిక వ్యవస్థలో లోటు పాట్లు

నిరాశాభావానికి తావు యివ్వరాదని మెహతా

న్యూఢిల్లీ, మార్చి 28 : ఆర్థిక వ్యవస్థలో కొన్ని లోటుపాట్లు కనిపించినందువల్ల నిరాశజనకమైన భావానికి తావు యివ్వరాదని, ప్రణాళికారచనను గురించి సమతూకంలేని విమర్శ ఆత్మ విశ్వాసాన్ని పెకలించివేస్తే అది విషాదకరమైన పరిస్థితి అని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నేడు ప్రజలను హెచ్చరించారు.

జాతీయ ఆర్థిక ప్రయోగపరిశోధనా సంస్థ తృతీయ వార్షికోత్సవాలకు ఆయన అధ్యక్షతవహించారు.

దేశం అక్కడక్కడా కొన్ని తప్పులనుచేసి ఉండవచ్చునని, కాని మొత్తంమీద ఆర్థిక పెరుగుదల చెప్పుకో తగ్గదిగా ఉన్నదని శ్రీ మెహతా తెల్పారు.

ప్రజలు చిక్కులను ఎదుర్కోనటంలో రాజకీయమైన, సాంఘికమైన, ఆర్థికమైన క్రమశిక్షణను, సంసిద్ధతను చూపించటం సంతృప్తికరంగా ఉన్నదని ఆయన అన్నారు. ఈ క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆయనకోరారు.

మొదటి రెండు ప్రణాళికల్లో కొన్ని పొరపాట్లు అవిద్యామైనాయని, ప్రణాళికా రచనలో అనుభవం లేకపోవటం అందుకు కారణమని ఆయనఅన్నారు. చైనాదాడి ఆర్థిక వ్యవస్థపై మరికొంత భారాన్ని మోపిందని ఆయన అన్నారు.

భారత్‌ను ఛిన్నాభిన్నం చెయ్యడానికి పాశ్చాత్యరాజ్యాల పన్నాగం

కాశ్మీర్ చేరికను శంకించడంలో అర్థం: కృష్ణమీనన్ వివరణ

బొంబాయి, మార్చి 29: భారతదేశాన్ని ఛిన్నాభిన్నం చేద్దామన్న తెలివి తేటలతో కూడి పథకాన్ని పాశ్చాత్యరాజ్యాలపైకి తెస్తున్నాయని, భారత్‌లో కాశ్మీర్ చేరికను శంకించడం, దాని విషయమై తగాదా పెట్టడం అందులో ఒక భాగంఅని భారత మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు ఇచ్చట ఉద్ఘాటించారు.

బొంబాయికి పశ్చిమ సివార్లలోవున్న చెంబూరులో ఈ బహిరంగసభ జరిగింది. ఇందులో మాట్లాడుతూ శ్రీ మీనన్ ఇంకా ఇట్లా అన్నారు: పాశ్చాత్య రాజ్యాలు, ముఖ్యంగా బ్రిటన్, భారత్‌లో కాశ్మీర్ చేరికను కదనడం ఇదే మొదటిసారి. ఇప్పుడు దీనిని కాదన్నారంటే, ఇట్లాగే భారతదేశంలో చేరిన 5–6 వందల స్వదేశ సంస్థానాల చేరికగూడా ఇట్లా శంకలకు, అనుమానాలకు, తగాదాలకు తావలమై పోతుంది. చివరికి ఇది భారతదేశాన్ని ఛిన్నాభిన్నం (బాల్కనైజ్) చేయాలని చూచేవారికి ఉపకారకంగా తయారై పోతుంది.

"అందువల్ల భారతదేశం ఒక విషయాన్ని పదేపదే నొక్కి చెప్పవలసివుంది. భారతదేశం తన ఆంతరంగిక వ్యవహారాలలో ఇతరదేశాల జోక్యాన్ని ఎంతమాత్రము సహించేదిలే"దని చెప్పవలసివుంది.

"కాశ్మీర్ వ్యవహారం భారతదేశంయొక్క ఆంతరంగిక వ్యవహారం. మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలు ఎట్లావంటివో, కాశ్మీర్‌గూడ అట్లావంటిదే. అయితే కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ జరిగింది విదేశాలు ప్రమేయం పెట్టుకుంటున్నాయి. ఇదే తేడా.

"కాశ్మీర్ సమస్యా పరిష్కారం విషయంలో నిజాయితీగల మధ్యవర్తిత్వం వెరపడానికి పాశ్చాత్య రాజ్యాలు ముందు రావడం పొసగదు. వారు అట్లా అందుకుగాను ముందు రాలేదు. ఆదినుంచీ ఈ రాజ్యాలవారు పాకిస్తాన్‌తో నేస్తంకట్టి వ్యవహరిస్తున్నారు. పాకిస్తాన్‌కు ఆయుధాలు ఇస్తున్నారు. ఆ ఆయుధాలను పాకిస్తాన్ భారత్‌పై ప్రయోగిస్తున్నది."

జమ్మూలో ఆర్గురు అనుమానితుల అరెస్టు

ముగ్గురు సన్యాసివేషధారులు

జమ్మూ, మార్చి 29: జమ్మూలో ఈ మధ్య జరిగిన ప్రేలుడు సంఘటనల సందర్భంలో పోలీసులు ఆర్గురు అనుమానితులను అరెస్టుచేశారు. వీరిలో ముగ్గురు సన్యాసివేషధారులుగూడా వున్నారు.

ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని ఇతః పూర్వం అరెస్టుచేయబడిన 5 గురు కాశ్మీర్ కార్మికులు విడుదలచేయబడినారు.

సరిహద్దుపై పాక్ అతిక్రమణలు

కాశ్మీర్ ప్రధానితో జనరల్ చౌధురీ చర్చలు

జమ్ము, మార్చి 28 : పదాతి బలసేవాని జనరల్ జె. ఎస్. చౌధురి నేడు కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్‌ను కలుసుకుని, సరిహద్దుపై తరచుగా సంభవిస్తున్న పాకిస్తానీ అతిక్రమణల మూలంగా ఏర్పడిన పరిస్థితినిగూర్చి చర్చించారు.

సమావేశానికి రాష్ట్ర అంతరంగిక శాఖా మంత్రి శ్రీ డి. పి. ధర్, కోర్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ కె ఎస్. కటోక్‌కూడా హాజరయ్యారు.

పాకిస్తాన్‌లో మత కలహాలు

ఖండన : భారత్‌లో అల్లర్లపై సాదిక్ వివరణ

జమ్మూ, మార్చి 29 : కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు బక్షీగులాం మొహమ్మద్, పాకిస్తాన్‌లో మత కలహాలను నేడు తీవ్రంగా ఖండించారు.

నేటి పాయంత్రం ఇక్కడ జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ త్వరలో జరుగనున్న భారత పాకిస్తాన్‌ల హోం మంత్రులసభ జయప్రదం కాగలదని తాము ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భద్రతామండలిలో కాశ్మీర్‌పై జరిగిన చర్చను గురించి ప్రస్తావించి, కాశ్మీర్‌ను విభజించడానికిగాను, పాకిస్తాన్, మరికొన్ని ఇతరరాజ్యాలుచేస్తున్న ఎత్తులు ఎప్పటికీ సఫలంకావని ఆయన విశదంచేశారు.

ఈ సభలో కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ గూడా మాట్లాడారు. దేశంలో మత సామరస్యం అవసరమని ఆయన చెప్పారు.

భారత్‌లో ఇటీవల జరిగిన మతకలహాలకు విదేశరాజ్యాల ప్రోద్బలం వుండివుంటుందన్న అనుమానాన్ని ఆయన వ్యక్తంచేశారు.

"పాకిస్తాన్‌చేసే పనులను చూచి మనం ఉద్రేకంచెందడం తగదని ఆయన అన్నారు.

ఎమెన్ పట్టణంపై విమానాలదాడి

బ్రిటన్ చర్య: స్త్రీలు పిల్లలు సహా 25 మంది మృతి

కైరో, మార్చి 29: ఎమెన్‌లో హారిబ్ అనే పట్టణంపై బ్రిటిష్ విమానాలు ఆకస్మికంగా దాడి చేసినందున స్త్రీలు, పిల్లలు సహా 25 మంది మరణించారని పశ్చిమ ఆసియా వార్తా సంస్థ ప్రకటించింది.

ఈదాడి గురించి జరూరుగా భద్రతా మండలికి ఫిర్యాదు చేయవలసిందని సమితిలో ఎమెన్ ప్రతినిధికి అదేశాలు సంపబడినట్లుకూడా ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఏడెన్‌లోని బ్రిటిష్ హైకమీషన్ కార్యాలయం ఒక ప్రకటనచేస్తూ ఎదురుదాడికి లండన్‌నుంచి మంత్రివర్గం జదేశం అందిన తర్వాతే ఈ దాడికి పశ్చిమాసియా బ్రిటిష్ సేనాని ఉత్తర్వు చేశారని, ఈ దాడి విచారకరమే అయినా ఇందుకు బాధ్యత ఎమెన్ అధికారులదేనని ఆరోపించారు.

పదినిమిషాలు పేపు జరిగిన దాడిలో విమానాలు, రాకెట్టు, ఫిరంగులు ప్రయోగించారట.

జంషెడ్‌పూర్, మార్చి 29: జంషెడ్‌పూర్‌లో కర్ఫ్యూ మరికొంత సడలింపబడింది. ఇప్పుడు ఈ కర్ఫ్యూ రాత్రి 8 గంటలనుండి ఉదయం 5 గంటలవరకు మాత్రమే అమలు అవుతుంది.

27 మంది న్యాయమూర్తులకు వ్యతిరేకంగా హక్కులతీర్మానాలు

యు. పి. విధాన్ సభలో ప్రతిపాదన

లక్నో, మార్చి 28: అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, 27 మంది న్యాయమూర్తులు, ఆ హైకోర్టు తాలూకు లక్నో బెంచి న్యాయమూర్తులు శ్రీయుతులు ఎన్. యు. బేగ్, జి. డి. సైగల్ కొందరు న్యాయవాదులు సభవారి హక్కులను భంగపరిచారంటూ ప్రతిపాదించబడిన నుమారు ఆరు తీర్మానాలను ఉత్తర ప్రదేశ్ విధాన్‌సభ సభాపతి శ్రీ మదన్‌మోహన్‌వర్మ నేడు హక్కుల సంఘం పరిశీలనకు నివేదించారు.

ఈ తీర్మానాలు, అధికారం విషయమై హైకోర్టుకు, విధాన్ సభకు మధ్య ఏర్పడిన వివాదానికి సంబంధించినవని శ్రీ వర్మ తెల్పారు. ఈ వివాదంలో విధాన్ సభ ఒకపక్షమునీ, బలే దీనిని పరిశీలించి, ఒక నిర్ణయానికి వచ్చే స్వాతంత్ర్యం సభకు ఉన్నదనీ ఆయనఅన్నారు "ప్రతిరోజు హైకోర్టు మనమీద దండెత్తింది, అందువల్ల నేను ఈ తీర్మానాలను హక్కుల సంఘానికి నివేదిస్తున్నాను." అని కూడా ఆయన అన్నారు.

రాజ్యాంగంలోని 143 వ అధికరణంక్రింద రాష్ట్రపతి ఈ వ్యవహారాన్ని సుప్రీమ్‌కోర్టుకు నివేదించారనీ, రాష్ట్రపతి చర్య అందరికీ ఆమోదనీయం కాగలదనీ ఆయన చెప్పారు. రాష్ట్రపతి తల్చుకుంటే ఈ వ్యవహారంలో ముందుకు వెళ్లవద్దని ఉభయపక్షాలను గాని లేక ఒక పక్షాన్నిగాని నిరోధించ వచ్చునని కూడా అన్నారు.

విధాన్‌సభ సుప్రీమ్‌కోర్టుకు తన వాదాన్ని వివరించవలసి ఉంటుందనీ, ఈ సందర్భంలో సభ ఈవ్యవహారాన్ని నడిపించేందుకు హక్కుల సంఘాన్ని అనుమతించటమో లేక మరో చిన్న సంఘాన్ని నియమించటమో చేయవలసి ఉన్నదనీ శ్రీ వర్మ తెల్పారు. అన్ని పార్టీల నాయకులు ఈ విషయాన్ని చర్చించి ఒక నిశ్చయానికి రావటం మంచిదని తాము అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు. "మనం ఒక న్యాయవాదిని వెతుక్కోవలసి ఉంటుంది" అనికూడా ఆయన అన్నారు.

న్యాయవాదులు మనకు "వ్యతిరేకంగా కట్టుకట్టారు"వీ, ఈ పరిస్థితులలో "మనకేను వాదించేందుకు న్యాయవాది ఎక్కడ దొరుకుతాడ"ని ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ముంతాజ్ మహమ్మద్ అడిగారు.

స్వతంత్రసభ్యుడు శ్రీ నేకరామ్‌శర్మ మాట్లాడుతూ, దేశంలోని విధానసభల సభాపతులందరూ సమావేశమై 'సమిష్టి చర్య' తీసుకునేవిషయం పరిశీలించాలని సూచించారు.

ఈ దశలో అది సముచితమైన సూచన కాదని సభాపతి వ్యాఖ్యానించారు. "ఈ సందర్భంలో నాకు కొంత సమాచారం అందింది. దానినిగూర్చి సోమవారంనాడు మీకు చెబుతాను" అనికూడా ఆయన అన్నారు.

శ్రీ కేశవ్‌సింగ్‌ను ఇంతవరకూ తిరిగి ఎందుకు అరెస్టు చేయలేదని స్వతంత్ర సభ్యుడు శ్రీ దీప్ నారాయణ్ సింగ్, ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కమలానాథ్ సింగ్ అడిగారు.

హైకోర్టు నిలువుదల ఉత్తర్వు జారీ చేసినప్పటికీ, శ్రీ కేశవసింగ్‌ను అరెస్టు చేయవచ్చునా? అని స్వతంత్ర సభ్యుల నాయకుడు శ్రీ భగవాన్‌సహాయ్ ప్రశ్నించారు.

శ్రీ కేశవ్‌సింగ్‌కు వ్యతిరేకంగా జారీచేయబడిన అరెస్టు వారంటు ఇంకా అట్లాగే ఉన్నదని సభాపతి చెప్పారు. "ఎలాంటి ఫలితాలు సంభవించినాసరే, సభవారి నిర్ణయం నిల్చి ఉన్నంతవరకూ, అది అమలు అయ్యేట్లు నేను చూస్తాను" అని ఆయన అన్నారు. అయితే వ్యాయమూర్తులు శ్రీయుతులు ఎన్. యు. బేగ్, జి. డి. సైగల్‌లకు వ్యతిరేకంగా జారీచేసిన అరెస్టు వారంటునుగూర్చి 26 వ తేదీన ఆ వ్యవహారాన్ని హక్కుల సంఘానికి నివేదించిన దరిమిలా ఉపసంహరించటం జరిగిందన్నారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor P.Sri Ramulu. Phone Madras 22244 & 21747; Hyderabad: 42703.

దూరప్రాచ్యంలో అమెరికా విధానాల పునఃపరిశీలన

సెనెట్ సంఘం అధ్యక్షుడు ఫుల్‌బ్రైట్ సూచన

వాషింగ్టన్, మార్చి 28 :

దూరప్రాచ్యంలో అమెరికా విధానాలను తిరిగి మదింపు వేయాలని సెనెట్ విదేశసంబంధాల సంఘం అధ్యక్షుడు శ్రీ ఫుల్‌బ్రైట్ సూచించారు.

"విధానాన్ని గురించిన పునర్విమర్శ పరిణామం వివిధంగాఉన్నప్పటికీ, చైనాలేక వియత్నాంవల్ల మనవిధానాలను మార్చుకోనేటట్లయితే ప్రభుత్వోద్యోగులు, ప్రజల్లో తీవ్ర గందరగోళాన్ని రెచ్చగొడతారనే భయం మూలంగా, ఆ పని తలపెట్టటం మనకు యిష్టం లేకుండా ఉన్నదని ఆయన అన్నారు.

ప్రమత్తపరిస్థితులలో అమెరికా, చైనాను గుర్తించవచ్చునని గాని, గుర్తించాలనిగాని తాను భావించటంలేదని శ్రీ ఫుల్‌బైట్ నొక్కి చెప్పారు. సమితిలో చైనా ప్రవేశంపై గూడా ఆయన యిదే భావాన్ని వ్యక్తపరచారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా పాలకులు యిప్పుడు అనుసరిస్తున్న విధానాన్ని బలపరిచారు. కమ్యూనిస్టు రాజ్యమైన ఉత్తర వియత్నాంలోకి యుద్ధాన్ని కొనిపోవాలనే ప్రత్యామ్నాయ సూచనను ఆయన తిరస్కరించారు.

చైనాతో సంబంధాలు మార్చు చేయదగిన సమయం రావచ్చునంటూ, కమ్యూనిస్టు చైనాతో మన సంబంధాలను కొంతవరకు సుగమం చేసుకొనగలిగే పక్షంలో దానివల్ల ఎంతో ప్రయోజనం ఉన్నదని సెనెటర్ ఫుల్‌బైట్ సూచించారు.

విరాయుధీకరణ వ్యాపార విద్యారంగాల్లో ఉభయదేశాలమధ్య ఈ నివులుల రాకపోకలు యింకా యీవిధమైన విషయాల్లో స్వతంత్రం అమల్లోఉన్న ప్రాచ్య, పాశ్చాత్యఒడంబడికలలోకి కమ్యూనిస్టుచైనాను లాగటం, సాధ్యం కాగలగేటట్లయితే ప్రపంచశాంతి పటిష్టం అవుతుంది' అని ఆయన తెలిపారు.

క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక బహిష్కారం విఫలమైందనీ, దానికి స్వస్తి చెప్పాలనీ అన్నారు.

ప్రపంచ వ్యాపార బహిష్కరణ గూడా కాస్త్రో పరిపాలనను తుదముట్టించజాలదనీ, సోవియట్‌నౌకల రాకపోకలను అరికట్టటం ఒక్కటే, అందుకు మార్గమనీ ఆయన చెప్పారు. కాని సోవియట్‌నౌకలను నిలిపివేయటం అణుయుద్ధాన్ని రెచ్చగొట్టినట్లు కాగలదన్నారు. సెనెటర్ ఫుల్‌బైట్ సూచన యీ 25 వ ప్రకటించబడ్డాయి.

సైనిక సమస్య విషయంలో అమెరికా ప్రదర్శించవలసినది విచక్షణ, ఇంగితజ్ఞానం గాని ప్రతాపం కాదని ఆయన అన్నారు.

కోమింటాంగ్ చైనా విమర్శ

తాయ్‌పే, మార్చి 29: అమెరికా, కమ్యూనిస్టు చైనాలమధ్య మామూలు సంబంధాలు నెలకొనాలన్న సెనెటర్ ఫుల్‌బైట్‌వాదం, పెకింగ్‌యొక్క దురాక్రమణ కార్యకలాపాలను మరింత ప్రోత్సహిస్తుందని కోమింటాంచైనా విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

సెనెటర్ ఫుల్‌బైట్ ప్రసంగం, కమ్యూనిస్టు వ్యతిరేకమైన అమెరికా మిత్రదేశాల్లో భయాందోళనలను కలిగించి అమెరికావట్ల వారికిగల విశ్వాసాన్ని చెదరగొట్టగలదనీ ఆయన అన్నారు.

ఆసియా భద్రతకు, ప్రపంచశాంతికి ఉద్రేకకరంగా చైనా కమ్యూనిస్టుల దురాక్రమణ చర్యలను ఆపా ప్రసంగం ప్రోత్సహిస్తుందనీ, అది ఆసియాలో అమెరికా ప్రతిష్ఠకే భంగకరమనీగూడా కోమింటాంగ్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

ద్రవ్యవినియోగం బిల్లులపై శాసనసభ, పరిషత్‌లలో చర్చ

ప్రభుత్వవిధానాలపైపలువురుసభ్యులవిమర్శ

హైదరాబాదు, మార్చి 29 : 'శాసనసభలో మనము వున్నది కేవలంమనహక్కులను గురించి శ్రద్ధ వహించడానికే అన్నట్టు ఉంది నేడు. కోర్టులు ఎంత అనేవరకు వచ్చాం. తణుకు మాజిస్ట్రేటు పైన, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ గోవిందరాజులు గారిపైన శాసనసభలో వచ్చిన హక్కుల తీర్మానాలు ఏమిటి? మనమేదో దాడికి నన్నద్ధులమైనట్లు ఉన్నది' అని డాక్టర్ తోలేటి కనకరాజు గత రాత్రి శాసన పరిషత్‌లో ద్రవ్య వినియోగ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ హెచ్చరించారు.

డా. కనకరాజు తమ ప్రసంగములో ఇలా అన్నారు : "విద్యాస్థాయి పడిపోతోందని అపిధేయతకు పెద్దలే కారణము. అవసరము వచ్చినప్పుడల్లా విద్యార్థులను రాజకీయాల కోసము వినియోగించుకున్నాము. ఇది విచారకరము. ఈపరిస్థితులలో విద్యాబోధన మాతృభాషలో జరగాలనే వాదము బయలుదేరింది. ఇది ప్రమాదకరము. ఇందు వలన విద్యార్థి కూపస్థమండూకమువలె తయారు అవుతాడు.

'విద్యారంగములో రాజకీయ వాదుల జోక్యము కూడదన్నందుకు శ్రీ గోవిందరాజులు గారిపై శాసనసభలో హక్కుల తీర్మానము వచ్చింది. విద్యావిషయమై చెప్పడానికి శ్రీ గోవిందరాజులుగారికే అర్హత లేకపోతే మరెవరికి ఉన్నదని అడుగుతున్నాను. అసలు ఎందుకు. కోర్టు ఎంత అనే వరకు వచ్చాము. ఇది మంచిది కాదు."

డా. యం.వి.కృష్ణారావు కుటుంబ నియంత్రణ పథకాలను గ్రామ ప్రాంతాలలో విస్తృతము చేయాలన్నారు.

పి.డి.ఎస్. సుబ్రహ్మణ్యం వచనరచనను ప్రామాణికము కావించాలన్నారు.

శ్రీ వి.వి.రాఘవాచారి విద్యాబోధన అన్ని స్థాయిలలోను మాతృభాషలోనే ఉండాలన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కొరకు వేతనాల సంఘాన్ని నియమించాలనీ, ఉద్యోగమండలుల ఏకగ్రీవముగా చేసిన సిఫార్సులను ప్రభుత్వము తప్పనిసరిగా ఆమోదించాలని చెప్పారు.

అంతకుముందు చర్చను ప్రారంభిస్తూ శ్రీ నీలారామచంద్రయ్య ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. రాయలరాయలసీమ శాశ్వత క్షామ నివారణకు పూనుకోవాలని కోరారు.

మరికొందరు సభ్యులు ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి చర్చకు జవాబు ఇచ్చారు. ఏమ్మాట సభ నిరవధికంగా వాయిదా పడింది.

శాసనసభలో చర్చ

శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న సభలో ద్రవ్య వినియోగము బిల్లుపై మాట్లాడుతూ ప్రజలు కష్టనిష్ఠూరాలను చెప్పుకొనడానికి ప్రధానమంత్రివలె వారానికి ఒక రోజైనా కేటాయించడము అవసరమని మాటించారు.

"డాక్టర్లు లేని ఆస్పత్రులను గూర్చి విన్నాముగాని, అడ్వకేటు జనరలు లేని ప్రభుత్వము సంగతిని వినలేదు. ఎవరిని వేసినా త్వరగా చేయడము అవసరం. మంత్రులు ప్రభుత్వము అంటే శ్రద్ధాభక్తులేగాక, భయం గూడా ఉండాని. నదీతీరవాసులకైనా మంచి నీరు లభించే ఏర్పాటు చేయాలి.

"ఇది అత్యవసరపరిస్థితి. అయినా రవీంద్రభారతి వైపు వెడితే రోజూ నృత్య నాట్య, సంగీత ప్రదర్శనాలతో నిండి ఉంటోంది. ప్రభుత్వము వీటితో ప్రమేయం తగ్గించుకోవడము అవసరం. మంత్రులకు దండలు చేయడానికి ఒక ఉత్సవములో తారలకు ఆడవాళ్లు— 72 నిముషాలు పట్టిందని ఒక పత్రికలో చదివినప్పుడు ఒళ్లు జలదరించింది. దండలు వేసేటప్పుడు బాగానే ఉంటుంది. అయితే అటువంటి సంఘటన జరిగినా కష్టమైన ఈ రోజుల్లో, మంచి నీళ్లు, ఇళ్లు గూడా లేని రోజులలో ఆ వార్త కనీసము బయటకు రాకుండానైనా చూడాలి. (నవ్వు)." అని శ్రీ విశ్వనాథంగారు అన్నారు.

శ్రీ కోదాటిరాములు (కాంగ్రెసు) తెలంగాణా సిబ్బందికికూడా ఇళ్లు దొరికేట్టు చూడాలన్నారు.

శ్రీ యల్. లక్ష్మణదాసు (కాంగ్రెసు) అదనపు శిస్తు రద్దుకు సత్యాగ్రహము పరియైపడ్డతి గాదని, సమాలోచన ద్వారా సర్దుబాటు చేసుకోవాలనీ అన్నారు.

శ్రీ కె.బి. నరసన్న (కాంగ్రెసు) కుల, మత, వర్గరహిత, నిష్కల్మషమైన పరిపాలన ఇస్తామని చెప్పినపూర్వము ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పరిపాలనలో ఒక వర్గానికి తప్ప మరొక వర్గానికి కమిటీలలో స్థానము లేకుండెననీ, దీనికి వారి లోపమని తాము అనుకోవడము లేదనుకోవడము లేదనీ అన్నారు. ఇటువంటి విషయాలు పార్టీలోనే చెప్పుకోవడము మంచిదని సభాపతి సూచించారు.

శ్రీ మండె పిచ్చయ్య, శ్రీ నుల్లాన్‌సలాహుద్దీన్‌ఒవైసీ, కె.గోవిందరావు, ఎ.వెంకటేశ్వరరావు గూడా చర్చలో పాల్గొన్నారు.

శ్రీ ఆనెం వెంకటరెడ్డికి సన్మానం

గూడూరు, మార్చి 28: ఇటీవల వాకాడు గ్రామంలో హరిజన విద్యార్థి ఉద్ధారకసంఘం తరఫున అధ్యక్షుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి నెల్లూరుకో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డికి (శ్రీ వి. సి. సోదరులు) అత్యంత వైభవోపేతముగా సన్మానము జరిపారు.

సన్మానోత్సవానికి రైతు ప్రముఖులు శ్రీయుతులు శిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి పాన్నలూరు కోటారెడ్డి, వెంబర్లి సుబ్బారెడ్డి (ప్రభృతులు హాజరయ్యారు. శ్రీ మరువూరు కోదండరామిరెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖర రెడ్డిగార్లు శ్రీ వెంకటరెడ్డినిగూర్చి ప్రసంగించారు. శ్రీ వెంకటరెడ్డి తమకు జరిగిన సన్మానానికి సముచిత సమాధాన మిచ్చారు. (స్వ. వి.)

యాత్రలు
1. కాశీ, కేదార్, బదరీ, ద్వారకలు సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
2. రామేశ్వర యాత్ర
3. బదరీ కేదార్ 30 రోజులు స్పెషల్ పోగ్రాం
వివరములకు: సీతారాం యాత్రా స్పెషల్ తిరుపతి – చిత్తూరు జిల్లా

ఏర్ కింగ్ పాకెట్ ట్రాన్సిస్టర్
రు. 68/– కి మాత్రమే
పెద్ద రేడియోవలె పనిచేయును. సన్నని విడి భాగములు గ్యారంటీగల జపాన్ తయారు. సంగీతం, వార్తలు వగైరా వచ్చుటనైనా వినవచ్చును. స్థానికంగా ప్రపంచములోని అన్ని స్టేషనులు కేవలమ్ము ము గ్యారంటీగలదు. వినుటకు సరియంగా ఉంచబడును. అదనము నదులేని రేడియోస్టేషన్ 3 సంవత్సరాల గ్యారంటీ. సర్వసుఖములు. ఓలక్స్ రకం రు.68/– వి.పి.పి. చార్జి రు. 5/– రేడియో కెపర్ కేస్ రు. 5/– కి కు నచ్చనియెడల డబ్బు వాపసు.
GEMINI TRADERS (PD-68)
P. Box 1607, DELHI-6.

తామరకు
లిచెన్సా
సుప్రసిద్ధమైన అర్మన్ నివారిణి
ప్రతిళోటా దాక్టర్లు సిఫారసు చేస్తారు.
ఈ క్రిమిపాటికి విరసాయనశక్తి మరియు అగ్ర శ్రేయోవాయువు
■ పుళ్ళు
■ కాలివేళ్ల మధ్యపాసిన పుళ్లు
■ మడమపగుళ్లు
■ గజ్జి
■ మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు
అసలు జర్మన్ మాత్రాన్ని అనుసరించి ఇండియాలో వీరినే తయారు చేయుచున్నవి
ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు-1
పెద్ద రిటైలర్లు అందరివద్ద లభిస్తుంది.
33DOL-1 TG

పాపకి రాత్రి గుండె జలుబు ముమ్మరంగా ఉంది
కాని హాయిగా నిద్రపోయింది, పొద్దుటే నవ్వుతూ ఆరోగ్యంగా లేచింది. శమనం కల్గించే అనోలియం తో పాప గుండె జలుబు మటుమాయమైంది.
ఔనుమరి, అనోలియంలో శీఘ్రంగా గుణాన్నిచ్చే సౌమ్యమైన నొప్పుల నివారిణి.
అతి కోమలంగా ఉండే చర్మాలకు ప్రత్యేకంగా తయారు చేయబడింది.
దీనిలో ఉండే ఆమోఘమైన మందులు అతి శీఘ్రంగా జలుబుని, తలనొప్పిని మరియు నరాల నొప్పులను తగ్గిస్తాయి. మీరూ దీనిని ఉపయోగించవచ్చు.
అవసరానికి అందుబాటుగా ఎప్పుడూ ఇంట్లో ఒక ట్యూబును ఉంచండి.
Anoleum
Anoleum
FOR EXTERNAL USE ONLY
COMPOSITION
అనోలియం
శీఘ్రంగా గుణాన్నిచ్చే సౌమ్యమైన నొప్పుల నివారణి
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ
(WT-AM-AN-2363